ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

నాణ్యతకు దాదర్శానికి మన్నికకు గుర్తుచేయండి
గణేష్
రోలింగ్ షట్టర్సు
తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఇంజనీరింగ్ వర్క్సు
1-8-1024 కవాడిగూడ సికింద్రాబాద్-3 ఫోన్:77767

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

సూయింగ్ మెషీన్లు అన్నింటిలోకి శ్రేష్ఠమైనవి
యేల్డర్
(రిజిస్టర్డ్)
సూయింగ్ మెషీన్
నగదుమీద, హెర్పర్చేజ్ వడ్డీతీసిది లభ్యమగును
న ప్రదించండి. ఆంధ్రసూయింగ్ మెషీన్ కంపెనీ
న్యూబ్రిడ్జి లోపల, హైదరాబాద్ ఫోన్: 44728.

సంపుటి 12 : సంచిక 52 * సికింద్రాబాద్ 23—11—1971 మంగళవారం * 6 పేజీలు : 16 పైసలు

జాలరుల వృత్తిలైసెన్సుపద్ధతిని రద్దుచేయడానికి రాష్ట్రమంత్రివర్గ నిర్ణయం

తానే రాజు, తానే మంత్రి

న్యూఢిల్లీ నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ కొంతకాలం పాటు తనకు తానే ప్రధాన మంత్రిగా ఉంటారు.

పాకిస్తాన్‌లో నూతన రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాధ్యక్షుడు పదవీచ్యుతుడైనప్పుడు పాకిస్తాన్ అధ్యక్షుడు తానే ప్రధాన మంత్రి పదవిని కూడా నిర్వహిస్తారు.

లాహోర్ నుంచి వెలువడే "డాయ్" పత్రిక అనే పత్రిక ఈ విషయం ప్రచురించింది.

కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాతప్పుడే ప్రభుత్వంలో పెద్దలు దేశాలనుకున్నా చేరుకోవాలి.

డిసెంబర్ 27వ తేదీన నేషనల్ అసెంబ్లీ సమావేశం జరుగుతుంది. సరిగా అదే సమయానికి రాజ్యాంగానికి పరిత్వం కూడా అధికారం సంతరించుకుంటుంది.

అధ్యక్షుని సంప్రదాయం డిసెంబర్ మూడవవారంలో నిర్వహించే సమావేశాలను వాయిదా రాజ్యాంగం ముసాయిదాను రూపొందిస్తున్న న్యాయ విషయాల సలహాదారు ఏ. వి. కారిలియస్ పదవీ విరమణ చేసారు. మిగతా సలహాదారులు తమ పూర్వ ఉద్యోగాలకు వెళ్లిపోతారు.

మైసూరులో రాష్ట్రపతి పాలన పొడిగింపునకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

మైసూరులో రాష్ట్రపతిపాలనను ఈ నెల 25వ తేదీ నుండి మరో మాసంపాటు పొడిగించడాన్ని పార్లమెంటు నేడు ఆమోదించింది.

లోక్‌సభ యిదివరకే ఆమోదించిన అధికార తీర్మానాన్ని రాజ్యసభ నేడు ఆమోదించింది.

రాజ్యాంగాన్ని త్వరగా సవరించాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ నవంబర్ 22 (పి.టి.ఐ)

రాజ్యాంగం 24వ సవరణ బిల్లు సత్వరం ఆమోదం పొందేలా చూడవలసిందిగా కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం నేడు నిర్ణయించినట్టు తెలిసింది.

పార్లమెంటు అసెంబ్లీల సమావేశాలు ప్రారంభమైనప్పుడు ఈ సవరణబిల్లుపై ఈనెల 29 లేదా 30 తేదీలలో లోక్‌సభలో చర్చ జరగనుంది.

ఇందులో ఈ సవరణ ఆమోదాన్ని నెలకొల్పడానికి పార్టీ తరఫున పార్లమెంటు అధ్యక్షుడు యాహ్యాఖాన్ గట్టిగా సందేశం గవర్నర్ పాలనను పొడిగించడానికి పార్టీ అధ్యక్షుల ఆమోదాన్ని డిసెంబర్ 25వ తేదీ నాటికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించాలని నిర్ణయించారు.

వార్తాపత్రికలపై ఎక్సైజ్ సుంకం తొలగిస్తామని రిపోర్ట్

కటక్, నవంబర్ 22 (పి.టి.ఐ)

వార్తాపత్రికలపై ఎక్సైజ్ సుంకం విధిస్తూ జారీచేసిన ఆర్డినెన్సు అమలును ఉపసంహరించుకోవాలని ఒరిస్సా హైకోర్టు కేంద్ర ప్రభుత్వానికి కోరినట్లు తెలిసింది.

ఒరియా దినపత్రిక "సమాజ్" అధ్యక్షుడు పేర్కొన్నారు. దాఖలు చేసిన రిట్‌ను పురస్కరించుకుని హైకోర్టు రెండు వారాల్లో తీర్పు ఇవ్వనున్నట్లు తెలిసింది.

20 ఏళ్ల తరువాత వరకు లాభపడగలరని ముఖ్యమంత్రి వెల్లడి

కాందిశీకుల ఖర్చుకోసం ఆదనపు పన్నులు విధించే ప్రతిపాదనల పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 22

జాలరులపై విధించే లైసెన్సింగ్ ఫీజును మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేటి సమావేశంలో నిర్ణయించింది

సమావేశం అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ నిర్ణయంవల్ల కొన్ని లక్షమంది జనవరి పయోజనం పొందగలరని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పత్రికటించారు.

ప్రభుత్వానికి సాలీనా రెండు లక్షల రూపాయల ఆదాయం తగ్గినప్పటికీ 20 లక్షల మంది పేద కుటుంబాల్లో పారిశ్రామికులు ఈ నిర్ణయంవల్ల లాభపడతారు.

పరిపాలనకు సంబంధించిన పనులకు లైసెన్సింగ్ ఫీజు రూపాయి మొదలుకొని 110 రూపాయలదాకా ఉంటుంది.

అదనపు పన్నులపై మంత్రివర్గం చర్చ

ఆంధ్రప్రదేశ్ కాందిశీకుల పునరావాసం కోసం కొన్ని అదనపు పన్నులను విధించడానికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా మంత్రివర్గం చర్చించింది.

ఈ విషయంలో ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకుంటుందని ఎంతపరిశీలనలో తరం ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పత్రికా విలేకరులకు చెప్పారు.

పన్నులను ఎత్తివేయడానికి ఆయన వెల్లడించలేదు.

విస్తారమైన సమావేశమైనప్పుడు ఈ ప్రతిపాదనలను పరిశీలిస్తారు.

ఆర్డినెన్స్‌ల జారీకి ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాలు

న్యూఢిల్లీ, నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

పార్లమెంటు సమావేశాల మధ్యకాలంలో అధికంగా ఆర్డినెన్స్‌ల జారీ చేయడంపట్ల ముఖ్యంగా పన్నులకు సంబంధించిన ఆర్డినెన్స్‌లు జారీచేయడం పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు నేడు మళ్లీ నిరసన ప్రకటించారు.

తాత్కాలికంగా జారీచేసిన రైలు ఛార్జీల పెంపు, విమాన ఛార్జీల పెంపు సుంకం పరిమితి జారీచేసిన ఆర్డినెన్స్‌కు కారణం అనులలోనే ఎత్తి చూపారు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు సభ్యులు ఈ అభిప్రాయం వ్యక్తం పరిచారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ మార్క్సిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయబసు, ఈ ఆర్డినెన్సులను వ్యతిరేకిస్తూ తీర్మానాల ప్రతిపాదించారు.

లోక్‌సభ నవంబర్ 14వ తేదీనాడు సమావేశం కాబోతుండగా అరికెన్సులు జారీచేయవలసిన అవసరం ఏమి వచ్చిందని అడిగారు కాగా తాము తీవ్ర నిరసన తెలిపామని స్పీకర్ శ్రీ జి. యస్. ధిల్లాన్ అన్నారు.

న్యాయమూర్తులకు ప్రవర్తనా నియమావళి

పూర్వసంప్రదాయాలు బలమైనవి

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

న్యాయమూర్తులకు ఒక ప్రవర్తనా నియమావళిని రూపొందించాలన్న సూచనను న్యాయశాఖ మంత్రి శ్రీ హరీ. ఆర్. గోఖలే నేడు తోసిపుచ్చారు.

న్యాయస్థానాల దిక్కరణ బిల్లు పై రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానం చెప్పుతూ, అంగన్యాయ శాస్త్రంలో పారంగతుడైన వారు సత్వరంగా వచ్చినది, దేశంలోని అనేక న్యాయస్థానాలు తమ తీర్పులద్వారా దృఢపరించినవి ఇప్పటికే న్యాయమూర్తులకు కొన్ని ప్రవర్తనా నియమాలు ఉన్నవి కనుక ప్రత్యేకంగా ప్రవర్తనా నియమావళిని కొత్తగా రూపొందించవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ సభ్యుడు శ్రీ ఎ. కె. పి. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త మంత్రి ప్రసంగం వర్షలో అడ్డు తగిలి, న్యాయమూర్తులకు ప్రవర్తనా నియమావళిని రూపొందించాలన్న తమ అభ్యర్థనను పునరుద్ఘాటించారు.

కొంతమంది న్యాయమూర్తులు చాలా దురుసుగా వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆరోపించారు.

కొంతమంది న్యాయమూర్తులు అలా ప్రవర్తిస్తున్నారని మాట నిజమేనని శ్రీ గోఖలే అంగీకరించారు. అయితే న్యాయమూర్తులందరిని అకారణంగా నిందించడం సబబు కాదని ఆయన అన్నారు.

న్యాయస్థానాల దిక్కరణ బిల్లు న్యాయమూర్తుల చర్యకు సంబంధించినదని ఆరోపణను శ్రీ గోఖలే ఖండించారు. క్రిమినల్ కేసులో నిందితుని రక్షణకు సివిల్ కేసులో పార్టీల రక్షణకు కూడా ఈ బిల్లును ఉద్దేశించినట్లు ఆయన చెప్పారు. ఈ బిల్లు సరిదిద్దేందుకు కార్యక్రమ న్యాయస్థానాలు రావని ఆయన స్పష్టం చేశారు.

న్యాయవాదులు బలమైన సంఘాలను ఏర్పాటు కావడంద్వారా న్యాయమూర్తుల దురుసు ప్రవర్తనను తగ్గించవచ్చునని ఆయన సూచించారు.

తామ్రస్పర్శతో వ్యాధిచికిత్స

మదాసు, నవంబర్ 22 (పి.టి.ఐ)

మదాసులో అనేకమంది ప్రజలు జేతి తామ్రకడియాలు వేసుకొంటున్నారు. అదొక మోజుగా కాకుండా ఒక విశిష్ట చికిత్సా పద్ధతియనా భావించి ఈ కడియాలను ధరిస్తున్నారు.

మంజేటికి కడియం వేసుకున్నట్లయితే దాన్ని తామ్రకడియం వల్ల ఉపయోగాన్ని వివరిస్తూ, ఉత్తరకు అంతు చక్కని అనేక వ్యాధులకు "తామ్రస్పర్శ" వల్ల నయమవుతున్నాయని వెల్లడించారు.

కీళ్ల నొప్పులతో బాధపడుతున్న ఒక అధికారి గత మూడు నెలలుగా తామ్రకడియం ధరిస్తున్నారు. జేతికి రాగి కడియం వేసుకున్నప్పుడు ఎలా ఉపశమనం కలిగిస్తున్నదనీ, ఒకటి రెండు రోజులు అది తీసివేస్తే వ్యాధి తిరిగి అడుతున్నదనీ వెల్లడించారు.

నగరంలో ఇప్పుడు చాలా మంది స్త్రీలు బంగారు గాజులు వేసుకోవడం తగ్గించి రాగి గాజులు వేసుకొంటున్నారు. ప్రతిగా రాగి గాజులకు గిరాకీ చాలా పెరిగింది.

మానవ శరీరంలో ఒక్కొక్కప్పుడు కొన్ని కారణాలవల్ల స్వాభావ విద్యుత్తు ఉత్పాదన చెందు. తత్ఫలితంగా కీళ్ల నొప్పులు ఏర్పడ్డాయనీ, విస్తృతంగా "తామ్రస్పర్శ" వల్ల ఈ విద్యుత్తు ప్రభావం తొలగిపోతుందనీ కొందరు ఈ పద్ధతి ప్రత్యేకతను వివరిస్తున్నారు.

'భూకమతాలపై పరిమితి విధింపు విషయంలో ఎటువంటి ఒత్తిడికీ లొంగేది లేదు'

లోక్‌సభలో మంత్రి షిండే ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ [illegible]

భూకమతాలగరిష్ఠ పరిమితి విధింపునకు సంబంధించిన విధానాన్ని అమలు పరచే విషయంలో మహారాష్ట్రకు చెందిన వారితో సహా ఏ స్వార్థ పరశక్తులు ఒత్తిడికీ తలొగ్గేదీ లేదనీ న్యాయపాయి శాసనాలు మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్‌సభలో వెల్లడించారు.

భూకమతాలపై గరిష్ఠ పరిమితి విధింపు సమస్య చర్చించి బీహార్ ప్రభుత్వం శాసన ప్రతిపాదనలో కేంద్రం స్థానంగా ఏకీభవిస్తున్నదనీ ఈ విషయం కేంద్రం మరికొన్ని సూచనలు చేసినదనీ వాటిని బీహార్ ఎటువంటి పరిశీలిస్తున్నదనీ ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

గరిష్ఠ పరిమితికి సంబంధించి వీలైనంత త్వరలో కొత్త శాసనం చేయాలని కేంద్రం గట్టిగా కోరుతున్నదని ఆయన చెప్పారు.

ఒక్కొక్క వ్యక్తికి ఎంత మేర భూమి ఉండవచ్చునే దానిని బట్టి గరిష్ఠపరిమితి నిర్ణయించాలనేదే ప్రతిపక్ష విధానమైనప్పటికీ రాష్ట్రపతి ఆమోదార్థం పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాలో మాత్రం "కుటుంబానికి ఎంతమేర భూమి" అని ఉపయోగించాలన్న నిబంధనను తొలగించడం జరిగినదని ఆయన వివరించారు.

బీహార్ రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపిన ఆర్డినెన్స్‌లో కూడా పాలు పద్ధతిని సాగించేందుకు వీలుగా సరిగా రక్షణ కల్పించే అంశాలు లేవని ఆయన వివరించారు.

స్వార్థపర శక్తుల ఒత్తిడికి లొంగడం

కుజగ్రహంపై రష్యన్ నౌక దిగే సూచన

మాస్కో నవంబర్ 22 (రాయిటర్)

అంగారక గ్రహానికి ఉపగ్రహాన్ని పంపిన రెండు నౌకలూ గమ్యస్థానానికి చేరుకున్నాయి. ఆ రెండూ లేదా వాటిలో ఒకటైనా అంగారక గ్రహ ఉపరితలంపై నెమ్మదిగా దిగవచ్చునని ఊహాగానాలు బయలుదేరాయి.

మార్స్ 2, మార్స్-3 అనే ఆ రోదసీ నౌకల గురించి కానీ, దాని కోసం సోవియట్ శాస్త్రజ్ఞులు వాటిని ప్రయోగించారనే వివరాలనీ గోప్యంచారు, రష్యన్ అధికార వర్గాలవారు వీటి చెప్పలేదు.

ఆ నౌకలలో అమర్చిన పరికరాలనీ, సరిగానే పనిచేస్తున్నాయనీ అక్కడివర్గాలవారు చెప్పారు.

అంగారక గ్రహ ఉపరితలంపై వీచిన గాలి దుమారం వల్ల హరికేన్ ఉపగ్రహం ఫోటోలు తీయడానికి అంతరాయం కలిగినదని అంగారక దుమారం పూర్తిగా తగ్గిపోవడం వల్ల స్పష్టంగా ఫోటోలు తీసేందుకు అనువైన వాతావరణం నెలకొనడానికి కనీసం మరికొంత కాలం పట్టవచ్చునని అమెరికన్ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడుగా భగవతి ఎన్నిక

నాగపూర్, నవంబర్ 22 (పి.టి.ఐ)

అస్సామ్ విధానసభ సభ్యుడు శ్రీ బి. సి. భగవతి ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడుగా నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. రామానుజం తిరిగి ఎన్నికయ్యారు.

తూర్పు సరిహద్దుదాటి వచ్చిన 4 పాక్ విమానాల తరిమివేత

యాహ్యాఖాన్ ఉభయ రంగాలలో యుద్ధ సన్నాహాలు తీవ్రతరంచేస్తున్నట్టు వార్తలు

న్యూఢిల్లీ నవంబర్ 22 (యు.ఎన్.ఐ, పి.టి.ఐ)

పశ్చిమ బంగాలలోని రాజమాటు సమీపంలో బోయరా ప్రాంతం పైనాలుగు పాకిస్తాన్ ఫైటర్ జెట్ విమానాలు నేడు మధ్యాహ్నం కొద్దిసేపు విహరించినప్పుడు మన వైమానిక దళానికి చెందిన నాట్ విమానాలు రంగంలోకి దిగి శత్రు విమానాలను తరిమివేసాయి.

తూర్పు రంగంలో పాకిస్తాన్ విమానాలు గూఢచర్యం జరపడం ఇదే మొదటిసారి. బోయరా, కలకత్తా, 114 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. పాకిస్తాన్ విమానాలు మన భూభాగంపైన సుమారు రెండు నిముషాలసేపు విహరించాయని అధికార ప్రతినిధి చెప్పారు.

మన అకాశప్రదేశంలోకి చొచ్చుకు వచ్చిన శత్రువిమానాలను మన వైమానికదళానికి చెందిన నాట్ విమానాలు అడ్డుకుంటే, కాల్పులు జరిపగా ఫైటర్ జెట్ విమానాలు వెనుతిరిగి పారిపోయాయి.

తూర్పురంగంలో గత కొద్ది రోజులుగా పాకిస్తాన్ దళాలు కాల్పుల ఉల్లంఘన చేసాయని కాల్పుల సంఘటనలు అధికమయ్యాయని కూడా అధికార ప్రతినిధి అన్నారు.

బంగ్లాదేశ్ సరిహద్దు అవతలివుండి అందిన సమాచారాన్నిబట్టి ముక్తివాహిని దళాలు బోయరా సరిహద్దుఅవతలివైపు పాక్ దళాలపై విరుచుకుపడ్డాయని. యీ పోరాటంలో అనేకమంది పాక్ సైనికులు మరణించి వుండవచ్చునని అధికార ప్రతినిధి చెప్పారు.

భారత సైన్యాలు టాంకులతో సహా సరిహద్దుదాటి పాక్ భూభాగంపై దాడిచేసినట్టు రేడియో పాకిస్తాన్ ప్రసారం చేసిన వార్తలను గూర్చి ఇకపదేపదే విలేకరి ప్రశ్నించగా "ఇది ఏమాత్రం నిజం కాదని అధికార ప్రతినిధి అన్నాడు సరిహద్దు దాటడానికి మన సైనిక దళాలకు ఉత్తర్వులు ఇవ్వాయని అన్నాడు.

ఇటీవలకు ముక్తివాహిని కార్యకలాపాలన్నిటినీ "భారత ఏజెంటు"కు అప్పగిస్తూ పదిన పాకిస్తాన్ ఇప్పుడు "మారు వేష లో పాకిస్తానులో ప్రవేశించిన భారత సైనికులే ముక్తి వాహిని గెరిల్లాలు" అని అభివర్ణిస్తున్నదనికూడా అధికార ప్రతినిధి చెప్పారు

పాక్ యుద్ధ సన్నాహాలు

పశ్చిమ రంగంలో పాకిస్తాన్ సైనిక నియంత్రణలు యుద్ధ సన్నాహాలను మరింత తీవ్రతరం చేసారని పిరోజ్‌పూర్‌కు సమీపంలోనుండి నివేదిక.

గత మూడు రోజులుగా పాకిస్తాన్ సైనికులు తమ ప్రాంతంలో పందు పాతరలు పెడుతున్నారని, విమానదాడుల రక్షణ సన్నాహాలను అధికం చేసారని తెలుస్తున్నది. భారత భూభాగంలో ప్రవేశించాలని పాక్ గూఢచారులు, రహస్యార్థ దేన్నన్న యత్నాలను పంజాబ్ పోలీసులు నిర్మూలించారు.

గత మూడు రోజులోను పశ్చిమ రంగంలో పాకిస్తాన్ అనేకసార్లు కాల్పులు జరిపినది. కార్గిల్, తిత్వాల్ నౌషేరా రంగాలలోకూడా కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ సైన్యాలు ఉల్లంఘించాయి

సరిహద్దు సమీపంలో విమానాల విహారం నిషేధం

న్యూఢిల్లీ నవంబరు 22

పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ సూచి మేరకు అనుమతి తీసుకోకుండా భారత, పాకిస్తాన్ దేశాలమధ్యనున్న అంతర్జాతీయ సరిహద్దుకు 15 కిలోమీటర్ల లోపల విమానాలు విహరించడాన్ని నిషేధిస్తూ భారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులు ఉల్లంఘించిన పైలట్లపై 1937 నాటి విమానాల నిబంధనలలోని 12వ నిబంధనకింద చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

పౌర విధిత దృష్ట్యా ఈ ఉత్తర్వులు జారీచేయడం జరిగింది.

శిబిరాలు తగులబడి ముగ్గురు శరణార్థుల సజీవ దహనం

30 మందికి తీవ్రంగా గాయాలు: 15వేల మందికి నిరాశ్రయం

షిలాంగ్, నవంబర్ 22 (పి.టి.ఐ)

మేఘాలయలోని 275 శరణార్థుల శిబిరాలు తగులబడిపోగా ముగ్గురు సజీవంగా దహనమై పోయారు 30 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఇక్కడికు వందకిలోమీటర్ల దూరంలో గం మైలాంపద్ద యీ దుర్ఘటన నిన్న తెల్లవారుజామున జరిగినట్టు నేడు సమాచారం అందినది.

పాకిస్తాన్ విధ్వంసాలే యీ శిబిరాలను తగులబెట్టినట్టు అనుమానిస్తున్నారు.

15 వేలమంది శరణార్థులు నిరాశ్రయులైనారు.

జంతర్‌మంతర్ కేసు 29వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

జంతర్‌మంతర్ రోడ్డులోని ఎఐసిసి కార్యాలయాన్ని అధికారంలోనున్న స్వాధీన పరచుకొన్న వ్యవహారం విచారణను న్యూఢిల్లీ సిటీ మెజిస్ట్రేట్ ఎఐ కటారియా 29వ తేదీకి వాయిదావేస్తూ నేడు తీర్పు జారీచేశారు.

జయప్రకాశ్ పాట్నా రాత

పాట్నా, నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

ముజఫర్‌పూర్ వద్ద గత వారంలో అస్వస్థులైన సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణను వైద్య పరీక్షల కోసం ఇక్కడికి తీసుకువచ్చారు

COLLEGE ADMISSIONS
COLLEGE OF TECHNOLOGY & ENGINEERING
110, సరోజినీదేవీరోడ్ ప్యారడైజ్ క్రాసిరోడ్, సికింద్రాబాద్
దిగువతెల్పిన కోర్సులకు స్వయంగా అభ్యసించడానికి గాని, పోస్టల్ కోచింగ్‌పొందడానికిగాని స్త్రీలు/పురుషులు. ఉద్యోగులయినా/నిరుద్యోగులయినా సుంచి దరఖాస్తులు తీసుకోబడును. ఎఎమ్ ఐఇ (బిఇ) స్టూడెంట్‌షిప్ సెషన్ 'ఎ', 'బి' మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఎయిరోనాటికల్ ఇంజనీరింగ్, ఎ ఎమ్ ఎఇ ఎస్.ఐ (బిఇ) పార్టు 1,2,3. టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఎ.ఎమ్ ఐఇటి (బిఇ) స్టూడెంట్‌షిప్, సెషన్ "ఎ" "బి" కెమికల్ ఇంజనీరింగ్ ఎ ఎమ్ ఐఐఎస్ఇ (బి.టెక్), స్టూడెంట్‌షిప్, పార్టు 1 2 మెటలర్జికల్ ఇంజనీరింగ్ ఎ.ఎమ్ ఐఐ.ఎమ్ (బిఇ) పార్టు 1,2, ఎలక్ట్రానిక్స్ అండ్ రేడియో ఇంజనీరింగ్ ఎ.ఇ ఆర్.ఇ (యు కె) (బిఇ)
పైనతెల్పిన కోర్సులన్నీ బిఇతో సమానమైనవని భారతప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యు.పి.సి.సి. తదితర ఉద్యోగాలిచ్చే సంస్థలన్నీ పరిగణించాయి
ఎల్ ఎమ్.ఇ, ఎల్.ఐఇ ఎల్.సిఇ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్రడిప్లొమాల బోర్డు)
ఎ ఎమ్ ఎస్.ఇ (యు కె) మెకానికల్ ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగులలో
ఆటోమొబైల్ ఇంజనీరింగ్ ఎ ఎమ్ ఐఇ స్టూడెంట్‌షిప్ సెషన్ 'ఎ', 'బి'
* రిఫ్రిజరేషన్ అండ్ ఎయిర్‌కండిషనింగ్‌లో డిప్లొమా
* మెకానికల్ ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్‌లలో డ్రాఫ్ట్‌మన్ కోర్సులు
* సి.టి.వి. (రేడియో ఆపీసరుకోర్సు) భారతప్రభుత్వ పరీక్ష.
* మోటార్ ఇండస్ట్రీ ఎ ఎమ్ ఐ.ఎమ్ ఎ. (ఇండియా/లండన్)
యోగ్యతలు: ఎస్ ఎస్.సి, ఎస్ ఎస్ ఎల్ సి హెచ్ ఎస్ సి మెట్రిక్ పి.యు.సి ఇంటర్మీడియెట్, బి.ఎస్ సి ఇంజనీరింగ్‌లో డిప్లొమా
* మెట్రికులాకారు ఈకోర్సులకు అర్హులు
నడపాయాలు: ఉదయం/సాయంత్ర- తరగతులు హాస్టలు, ప్రాక్టికల్ లేబొరేటరీ, లిబ్రరీ ఎస్ సి అందరికి స్కాలర్ షిప్పులు.
అడ్మిషనుకు ఆఖరుతేదీ: 15 12 1971
ప్రాస్పెక్టస్ ఖరీదు రు 2/- పోస్టుద్వారా రు. 2-50
ఆఫీసు సమయాలు ఉ 8 నుంచి 1 వరకు 4 నుంచి రాత్రి 8 గంటల వరకు.
ప్రిన్సిపాల్
బి. ఎస్ రెడ్డి బిఇ.ఎమ్ ఐ.ఇ.(ఐ)
రజిస్టర్ లిఫ్ ఇంజనీర్ (వి డబ్ల్యు డి.)
(A.A.)

డిసెంబర్ 25 నాటికి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితారు తుదిరూపం

కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 22 (పి.టి.ఐ)

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం నేతృత్వంలో సమావేశమై అసెంబ్లీకు జరిగే ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల ఎంపికకోసం ఒక విధానాన్ని రూపొందించాలని నిర్ణయించింది.

ప్రస్తుతం సభ్యులుగా ఉన్నవారిలో కనీసం మూడవవంతు మందికి తిరిగి పార్టీ టికెట్ ఇవ్వరాదని నిర్ణయించారు.

ప్రదేశ్ ఎన్నికల సంఘాలు తమ నివేదికలను డిసెంబర్ 15వ తేదీలోగా కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించాలని దేశం మొత్తంపై పార్టీ అభ్యర్థుల జాబితాను డిసెంబర్ 25వ తేదీ నాటికి కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం చేయాలని నిర్ణయించారు.

పార్లమెంట్ భవనంపట్ల హరిజనుల ప్రదర్శన: 72 మంది అరెస్టు

న్యూఢిల్లీ, నవంబర్ 22

పార్లమెంట్ భవనాలు ఎదుట పార్లమెంట్ హౌస్ వద్ద ప్రదర్శనలు జరిపిన 72 మంది హరిజనులను అరెస్టుచేశారు. వారిలో ఇద్దరు మహిళలు. హరిజనుల తీవ్ర పరిస్థితులు మెరుగుపరచాలని వారు కోరారు.

పిస్తియా, జెస్సోర్ జిల్లాల సరిహద్దుల్లో 14 గ్రామాల విముక్తి

కృష్ణనగర్ నవంబర్ 22 (యు.ఎన్.ఐ; పి.టి.ఐ)

పాకిస్తాన్ సైనికులతో 17 రోజుల తీవ్రపోరాటం అనంతరం ముక్తివాహిని గెరిల్లాలు కుష్టియా జెస్సోర్ జిల్లాల సరిహద్దులోని 14 గ్రామాలను విముక్తిపరచినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఆ గ్రామాల విస్తీర్ణం మొత్తం 72 చదరపు కిలో మీటరు ఉంటుంది.

తీవ్రపోరాటంలో పాక్ సైన్యాలు తీవ్రంగా నష్టపోయాయి.

జెస్సోర్ జిల్లాలోని రాజాపూర్ ప్రాంతంలో నాలుగు పాక్ ఫైటర్ జెట్ విమానాలు రాకెట్లతో దాడిజరపగా ఐదుగురు మృతిచెందారు.

ముక్తివాహిని సేనలు విమాన విధ్వంసక శతఘ్నులతో కాల్పులుజరపగా ఈ విమానాలు వెనుతిరిగి పోయాయి.

జెస్సోర్ జిల్లాలోని విముక్త ప్రాంతాలనుండి పలాయనం చిత్తగించనున్న పాకిస్తాన్ సైనికులను ముక్తివాహిని సైనికులు ఐదు టాంకులను స్వాధీనం చేసుకున్నారు.

జీవన్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో గల దిలాసాగర్ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పాక్ సైనికుల స్థావరాన్ని ముక్తివాహిని సైనికులు నాలుగువైపులనుండి చుట్టుముట్టారు.

శత్రుసైనికులను లొంగిపోవాలనిదిగా ముక్తివాహిని అదేశించగట్టు సరిహద్దులో అదన వార్తలవల్ల తెలిసింది.

దినాజ్‌పూర్ జిల్లాలోని అమరీఖాన్ జగదల్‌హాట్ పోలీసుస్థావరాలను ముక్తివాహిని సేనలు తీవ్రపోరాటం అనంతరం స్వాధీనం చేసుకున్నాయి.

కుష్టియా జిల్లాలోని అలందింగా పోలీస్ స్టేషన్‌పై ఈనెల 19న అనేకమంది పలాయనం కాంబులు, బరిసెలు మున్నగు ఆయుధాలతో దాడిచేసి 15 మంది పోలీసులను హతమార్చారు.

పంచాంగం
మంగళవారం, నవంబర్ 23

స్వస్తిశ్రీ శాంధ్రమాన విరోధికృత్ నామ సంవత్సర మార్గశిర శుక్ల పంచమి ఉదయం గం 11-55 నిం॥ వరకు తదుపరి షష్ఠి ఉత్తరాషాఢ, సాయంత్రం గం 5-44 నిం॥ వరకు. తర్వాత శ్రవణం వర్జ్యం రాత్రి గం. 9-45 నిం॥ నుండి గం 11-21 నిం॥ వరకు

ఉదయము క్రిడారంగ సంబంధ, విషయములకూ, వ్యాపారములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ వ్యాపారసంబంధ విషయములకూ, గృహవసతి యందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వీరోత్త ప్రయత్నములకూ, శుభములు కావు. వ్యాపార ఒప్పందములు, గృహము భూముల కొనుగోలుదేయుట ప్రయాణములూ, ఉద్యోగ ప్రయత్నములూ, స్పెక్యులేషన్, బహిరంగ సభలు శుభప్రదములు నీయజాలవు

వ్యాపార రంగం: వెండి బంగారములు స్థిరములు షేర్లు యథాతథముగ నుండును. నూనెలు నూనెగింజలు, దర హెచ్చును వరి ఇనవసాన ధరతగ్గును

ఆంధ్రభూమి

మంగళవారం, 23 నవంబర్ 1971

పన్నుల భారానికితోడు ప్రబోధాల బాధ

రాష్ట్రంలో ప్రస్తుతం అమలులోఉన్న కొన్ని పన్నులను రవ్వంత పెంచితే, నణుగుడూ, విమర్శలూ లేకుండా ప్రజలనీకం భరించవలసిందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు విజ్ఞప్తి చేశారు.

జనావళి తమ "విలాసాల"లో కొన్నింటిని వదులుకోవాలన్నారు;- అవసరాలలో కొన్నింటిని వాయిదావేసుకోవాలన్నారు;- బాంగ్లాదేశ్ శాంతిశీకుల పోషణ జాతీయ బాధ్యతకనుక, కొత్త పన్నులను భరించి, ప్రజలు సహకరించాలన్నారు.

శాంతిశీకుల పోషణ "జాతీయ బాధ్యత" ఎలాగయింది?- వీళ్ళకి వాళ్ళను భరించవలసిన అవసరం మనకు లేనేలేదు.- ఎనిమిది మాసాలు గడిచినా, సమస్యను పరిష్కరించలేని కేంద్ర పాలకుల అసమర్థతకు దేశప్రజలు శిక్ష అనుభవించాలనడం దారుణం;- అసమర్థ ప్రభుత్వాన్ని విమర్శించితీరాలి;- ప్రగల్భాలతో కాలక్షేపం చేస్తున్న కేంద్ర పాలకులను క్షమించడంకూడా కష్టం;- తమ చేతకానితనంతో దేశప్రజల్ని యింకా ఎంతకాలం వేధింపదలుచుకున్నారో నిలదీసి అడగాలి.

ప్రజలు తమ "విలాసాల"లో కొన్నింటిని వదులుకోవాలన్నారు ముఖ్యమంత్రి;- "విలాసాలు" అంటే ముఖ్యమంత్రిగారి నిర్వచనం తెలియదుగాని. కొంచెం శాతం ప్రజలు స్వప్నాలలో మాత్రమే విలాస జీవితాన్ని రుచిచూస్తున్నారు.- యథార్థ దైనందిన జీవితంలో విలాసాలలో తేలియాడే దురవస్థ వాళ్ళకు ఇంతవరకూ రాలేదు;- 1947 నుండి నేటివరకూ, కాంగ్రెస్ పాలకుల ధర్మమా అని, ధనికవర్గాలు మాత్రమే విలాస జీవనభాగ్యాన్ని నిర్వహిస్తున్నాయి;- మనది ప్రముఖంగా దరిద్రనారాయణుల దేశం కనుక, సంపన్న వర్గాలవారు కొంచెం సాంఘిక చైతన్యాన్ని అలవర్చుకుని, అర్థిక వర్గాలకు చేయూతనివ్వాలంటే అర్థం ఉంది.- జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనాలంటే సబబుగా ఉంది - అంతేగాని బాంగ్లాదేశ్ శాంతిశీకుల కోసం త్యాగం చెయ్యాలనడం అనందర్భం.- శుష్కావేశాల నినాదాలను వినియోగించకుండా, పాలకులు యీ సమస్య విషయంలో ప్రజలకు సద్బోధపెట్టగలరా?- ఎవరైనా సరే, "వ్యర్థ త్యాగం" ఎందుకుచెయ్యాలో వివరించగలరా?

ప్రజలు తమ అవసరాలలో కొన్నింటిని వాయిదా వేసుకోవాలంటున్నారు ముఖ్యమంత్రి;- ఇవాళ మరిమరీ అర్థిక వర్గాలవారూ, పరిమితాదాయ వర్గాలవారూ. గండక తెరవటంటి ఆర్థిక వ్యవస్థలో జీవిస్తున్నారు;- నిత్య జీవనావసరాలలో బాలావాటిని ఏనాడో వదులుకున్నారు.- కిలో బియ్యం రెండు రూపాయలకంటె తక్కువ ధరకు దొరకని రోజుల్లో, ఇంకా ఎంత త్యాగం చెయ్యాలి?

ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావుగారు సున్నితహృదయాలు:- నిండైన మానవతావాది:- బక్కగుజీవుల సమున్నతికి సర్వదా కృషి జేయడం ఆయన సహజ స్వభావం;- అర్థకులకు చేయూతనిచ్చే ఉన్నత సంస్కారి.- ఐనా, నేటిఅసాధారణ పరిస్థితులలో, కేంద్రం నిర్దేశించిన పాలసీలను అనుసరించడం తప్పదుకదా?- శాంతిశీకుల విషయంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేయగలిగిందేమీ లేదు;- అంచేత జాతీయ స్థాయిలో రూపొందిన పాలసీని ముఖ్యమంత్రి అనుసరిస్తున్నారు.

ఐనాసరే, కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ప్రశ్నించేహక్కు మన రాష్ట్ర ప్రజలకు ఉంది.- విలాసాలను ప్రజలు ఎందుకు తగ్గించుకోవాలి?- అవసరాలను వాయిదా వేయడం దేనికి?- పాలకులు జవాబు చెప్పాలి.

పోనీ, శాంతిశీకుల బెడద అనుభవించి తీరాలనుకుందాము - [నిజానికి మాసాల తరబడి భరించనక్కరలేదు] - పాలకులు ఒక కాలపరిమితి నిర్ణయించాలి;- వారి మొదటి కర్తవ్యమదే:- ప్రభుత్వ నిర్వహణలో, అధికార వినియోగంలో, దుబారా ఖర్చులు లేకుండా, పాలకులు జాగ్రత్తపడుతున్నారా?- వారు చేస్తున్న త్యాగమేమిటి?- కొంచెం వివరించగలరా?- వాళ్లు తమ విలాసాలను ఎంతవరకూ తగ్గించుకున్నారు?- అవసరాలను వాయిదా వేశారు? ఆదర్శాలను వల్లించడం సులభం.- స్వయంగా ఆచరించి ప్రజలకు మార్గదర్శకులు కావడం కష్టం;- అందులోనూ కాంగ్రెస్ పరిపాలకులకు ఇంచుమించు అసాధ్యం.- వాళ్ల అవసరాలు వాయిదా పడవు;- విలాసాలు తగ్గే ప్రసక్తి లేదు.

ప్రతి రాష్ట్రంలోనూ "బెటాలియన్" సంఖ్యలో అమాత్యమణులు. వారందరికీ రాజప్రాసాదాల వంటి మందిరాలు లక్షలు తీసిదుచేసే ఫర్నిచరు, కృతకాదులు, జలధారలు, టెలిఫోన్లు, పెట్రోలు సముద్రాలను లాపోసన పట్టే మోటారుకార్లు,- అన్నీ ఉండితీరాలి;- నిరంతర సంచార వ్యసనం సరేసరి?- ఎక్కడో నాలుగువందల మైళ్ళ దూరంలో ఒకసంఘసేవా తత్పరుడుమితాయి వ్యాపారం చేబట్టి, అంగడి తెరుస్తే, దాని ప్రారంభోత్సవానికి మంత్రిగారు హాజరు.- ఎలిమెంటరీ స్కూలు భవనం నిర్మాణానికి పునాదిలాయి పాతాలంటే, మంత్రిగారు అక్కడ ప్రత్యక్షమవుతారు;- ఆయన వెంట పరివారం ఉండితీరాలి;- ప్రయాణ ఖర్చులూ, దారి బత్తెలూ, అన్నీ ప్రభుత్వం భరించాలి;- ఇవన్నీ వ్యర్థపర్యటనలు కావా?

అమాత్యమణులందరూ కొంతకాలపాటు ప్రారంభోత్సవాలకు హాజరయే అలవాటు మానుకోవాలి;- పునాదిరాళ్లను మర్చిపోవాలి;- దండుగమారి పర్యటనలు తగ్గించుకోవాలి;- "బాంగ్లాదేశ్ పరిష్కారమయేవరకూ, కోటిమంది శాంతిశీకులు తమదేశానికి తిరిగి వెళ్ళేవరకూ, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొనబోము - పునాదిరాళ్ళ జోలికిపోము - పర్యటనలు తగ్గించుకుంటాము;- వేతనంలో కొంతశాతాన్ని ప్రతి నెలా శాంతిశీకులపోషణ నిధికి సమర్పిస్తాము;- ఇదే మా శపథం".- అని కాంగ్రెస్ పార్టీ అమాత్యమణులందరూ ప్రమాణ పత్రాలమీద సంతకాలుచెయ్యాలి;- తదనంతరంగాని ప్రజలనుండి త్యాగాన్ని ఆశించకూడదు - ఆపాటి త్యాగానికి కూడా వెనుదీసే పాలకులు ప్రజల్ని వేధించరాదు.

శాంతిశీకుల సమస్య ఎన్నటికి పరిష్కారమవుతుంది?- ప్రపంచ దేశాల వైఖరి ఎలాఉన్నా దేశ ప్రయోజనాలను రక్షించడానికి ప్రభుత్వం ఎన్నడూ వెనుకాడదని శ్రీమతి గాంధీ మొన్న హామీ యిచ్చారు;- మొదటినుండీ యిదేపాట;- కర్తవ్యం తోచని కేంద్రం మాటలతో కాలక్షేపం చేస్తున్నది;- దేశ ప్రయోజనాలను రక్షించడానికి యింతవరకూ కేంద్రం తీసుకున్న చర్యలు ఫలించలేదుగాని పన్నులభారంతో ప్రజల్ని పీల్చి పిప్పిచేస్తున్నారు;- శాంతిశీకులను వదిలించుకునేశక్తి కేంద్రానికి లేదని ఖచ్చితంగా రుజువవుతున్నది: చేతిలో అధికారం ఉంది కనుక, ప్రజలమీద పన్నులువిధిస్తున్నారు - పైగా, "ప్రజలారా!. పన్నుల భారాన్ని సంతోషంగాస్వీకరించండి:- విమర్శలు తగవు:- మీరందరూ త్యాగం చెయ్యాలి." అంటున్నారు;- త్యాగం ఎందుకు చెయ్యాలి?

మహారాష్ట్రలో రెండున్నర కోట్ల అదనపు పన్నులు

బొంబాయి నవంబర్ 22 (పి టి ఐ)

బంగ్లాదేశ్ శాంతిశీకులపెరిగిన భారాన్ని తట్టుకోవడానికై వర్తమాన ఆర్థిక సంవత్సరంలోని మిగతా నెలలలో రెండున్నరకోట్ల రూపాయలను మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించదలచున్నదీ అని నిర్ధారంగా మహారాష్ట్ర ప్రభుత్వం సినిమాలపై వేసే వినోదపు పన్నును విద్యపై వేసే పన్నును తాత్కాలికంగా పెంచినది మహారాష్ట్ర ప్రభుత్వం వేసే ప్రతిపాదిత అదనపు పన్నులవల్ల పూర్తి సంవత్సరంలో బదు కోట్ల రూపాయలు లభించుతాయి

మహారాష్ట్రగవర్నర్ అలీయావర్ జంగ్ నేడు జారీచేసిన ఆర్డినెన్సులో ముసిసిపల్ పాఠశాలలోని భవనాలు భూములపైన రాష్ట్రంలో వాణిజ్య పంటలు పండించే భూములపైన ప్రభుత్వం పన్ను వేయదలుస్తున్నదని తెలియచేశారు

కేంద్ర ప్రభుత్వం అభ్యర్థనను అనుసరించి మహారాష్ట్ర ప్రభుత్వం ఈ అదనపు పన్నులను విధించుతున్నది

బంగ్లాదేశ్ శాంతిశీకులనవో యార్థం ప్రత్యేక లాటరీని వేయడానికి రాయల్ విస్టర్స్ ఇండియన్ టర్ఫ్ క్లబ్‌ద్వారా ఈ సీజన్‌లో అదనంగా రెండు గుర్రపుపందెములను ఏర్పాటు చేయించడానికి మహారాష్ట్రప్రభుత్వం నిర్ణయించినది. విద్యపై సెస్సును ఏబదిశాతం పెంచుతున్నది

వినోదపు పన్నులో రూపాయికి ఐదు పైసలు రూపాయికిపైన పదిపైసలవున్నను పెంచుతారు డిసెంబర్ మొదటి తేదీనుండి ఈపన్నులు అమలులోకి వస్తాయి

త్వరలో మనదేశంలో జలాంతర్గాముల నిర్మాణం

బొంబాయి నవంబరు 22 (యు ఎన్ ఐ)

నమీప భవిష్యత్తులో మన దేశంలో జలాంతర్గాములనిర్మాణాన్ని చేపట్టనున్నారు రక్షణఉత్పత్తిశాఖ కార్యదర్శి జి ఎల్. సేథ్ నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మనదేశానికి అవసరమైన జలాంతర్గాములను మనదేశంలోనే నిర్మాణం చేసుకొని స్వయం సమృద్ధతను సాధించవలసి ఉన్నదని మనదేశ స్వరక్షణ అవసరాలకు ఏరకం జలాంతర్గాములు బాగుంటాయో నిర్ణయించడం వారు పరిశీలిస్తున్నారని తెలిపారు.

యుద్ధనౌకలు వాణిజ్యనౌకల నిర్మాణానికి అవసరమైన విడిభాగాల ఉత్పత్తిలో మనదేశం గమనార్హమైన అభివృద్ధినిసాధించినదని బొంబాయిలోని మజగావ్ డాక్స్‌లో నిర్మించుతున్న లీండర్ రకం యుద్ధనౌకల నిర్మాణానికి కావలసిన 2వేల రకాల విడిభాగాలలో దాదాపు 600 విడిభాగాలను మనమే తయారుచేసుకుంటున్నామని సేథ్ తెలిపారు.

వాణిజ్య నౌకల నిర్మాణానికి అవసరమైన విడిభాగాలలో 60 శాతాన్ని విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నామని త్వరలో ఈశాతాన్ని 30 శాతానికి తగ్గించగలమని రాంబీలో నౌకలకు అవసరమైన రీసెర్చ్ ఇంజన్ల ఉత్పత్తి ప్రారంభ దశలదని ఆయన చెప్పారు.

విశాఖపట్టణంలోని నౌకానిర్మాణ కర్మాగారంలోకూడా జలాంతర్గాములనుకట్టించవచ్చునని సేథ్ అన్నారు.

మజగావ్‌డాక్స్ మేనేజింగ్ డైరెక్టర్ అడ్మిరల్ బి ఎ. కామత్ మాట్లాడుతూ మజగావ్‌లో నిర్మించే తొలి యుద్ధనౌకను జనవరిలో పరీక్షించి చూస్తామని ఏప్రిల్ మేనెలలో దానిని నౌకాదళానికి అప్పగించుతారని తెలిపారు

పురోభివృద్ధికి దారితీసే మార్పులకై కృషి

విద్యార్థులకు అధ్యాపకుల ఉద్బోధ

హైదరాబాద్ నవంబర్ 22

సాంఘిక పరిణామ క్రమాన్ని తిప్పగలిగింది చూస్తూ విద్యార్థులు కేవలం ప్రేక్షకులుగా ఉండరాదు సమస్యనీ, పురోగమన శీలమైన పరిణామాలదిశ మార్పుకు కలిగించేవిధంగా ఈ పరిణామాలదిశ మార్పుకానికై కదలి పనిచేయాలనీ ప్రొఫెసర్ ఆలమ్ ఖుందమీరి అన్నారు

ఆధునిక ప్రపంచంలో విద్యార్థి పాత్ర అనే అంశంపై విద్యార్థి సమాజ్ అధ్యర్యాన జరిగినగోష్ఠిలో పాల్గొని మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు విశ్వవిద్యాలయాల పాలనలో విద్యార్థులుపాలుపంచుకోవాలనికూడా ఆయన అభిప్రాయపడ్డారు.

ఒకనాడు విద్యార్థి నాయకుడు ప్రస్తుత అధ్యాపకుడియిన శ్రీ బూదుల నరసింగరావు ఈ సభ్యాగోష్ఠికి అధ్యక్షత వహించారు

మార్పును వ్యతిరేకిస్తున్న పాత తరం వారి వల్లనే అన్ని చిక్కులు వస్తున్నాయనీ చివరకు విద్యాభోధనకూడా ఒక వ్యాపారంగా మారనిదాకా తయారైనదని మనస్తత్వశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి రెడ్డి అన్నారు

రాజభవనాలలో పొదుపు సమస్య

గవర్నర్ల సమావేశంలో చర్చకు అవకాశం

న్యూఢిల్లీ నవంబర్ 22 (యు ఎన్ ఐ)

ఈనెల 24వ తేదీ నుండి రాష్ట్రపతి భవన్‌లో మూడు రోజులు జరగబోయే రాష్ట్ర గవర్నర్ల వార్షిక సమావేశం రాజభవన్‌లలో జరుపవలసిన పొదుపును గురించి గవర్నర్ల కమిటి సిద్ధపరిచిన నివేదికను చర్చించుతుంది

మైసూర్ గవర్నర్ ధర్మవీర ఈనెల 24వ తేదీన బయలుదేరుతున్నారు రాష్ట్రాల గవర్నర్లకు అదేరోజు ఇవ్వవలసిన కేంద్ర ప్రభుత్వం అనుసరించవలసిన పద్ధతులను గురించి కూడా ఈసమావేశం చర్చించుతుంది.

రాజభవనాల ఖర్చులో పొదుపుజేసే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని మైసూర్ గవర్నర్ అభిప్రాయపడినారు

సాహిత్య అకాడమీ 12 గ్రంథాల ఆవిష్కరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22

ఆంధ్రసారస్వత పరిషత్తు భవనంలో ఏర్పాటుచేసిన సభలో విడుదలచేసిన ప్రచురణలు, తిక్కనపద ప్రయోగకోశం మాండలిక వృత్తి పదకోశం (తెనేత) 2వ సంపుటం, తాళపాకవారి పలుకుబడులు, ప్రాచీన ఆంధ్ర శాసనాలు, జాతకకథలు 2వ సంపుటం, నర్వలక్షణసార సంగ్రహము, హర్షనైషధం తెలుగు వ్యాఖ్య ప్రబంధమణిదీపనం, భీష్మపర్వం, ద్రోణపర్వం, హిందీ తెలుగు తులనాత్మక వ్యాకరణం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఇప్పటి వరకు 140 గ్రంథాలను ప్రచురించినది

గడియారం వేంకటశేషశాస్త్రి ఈగ్రంథాలను ఆవిష్కరించారు దివాకర్ల వేంకటావధాని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు

అకాడమీకార్యదర్శి డి రామానుజరావు అకాడమీ కార్యక్రమాలపాలను వివరించారు.

ఒరిస్సాలో సహాయ కార్యక్రమాల పరిశీలనకు బృందం

అధికార కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 22 (యు ఎన్ ఐ)

ఒరిస్సాలో ఇటీవల తుపాను ఉప్పెనవల్ల నష్టమైన ప్రాంతాలలో అమలు జరుపుతున్న సహాయకార్యక్రమాలను పరిశీలించే నిమిత్తం అధికార కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఒక బృందాన్ని పంపనున్నది

ఒరిస్సా తుపాను బాధితుల సహాయార్థం కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఒకరోజు జీతాలివ్వనున్నారు (తల ఒక్కరికి 51 రూపాయలు) విరాళంగా ఇవ్వాలని కూడా కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ తీర్మానించినది

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ లో 1200 మందిస్థానికులకుఉద్యోగాలు

కార్యదర్శి కె.డి. శాండిల్య ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 22 (పి టి ఐ)

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్‌లో ఈ ఏడాది క్లర్కులు, కాషియర్లు, ఆఫీసర్లుగా ఈ ప్రాంతానికి చెందిన 1200 మంది విద్యావంతులైన యువకులను నియమించినట్లు ఈ సర్కిల్ కార్యదర్శి, శాఖాధికారి శ్రీ కె.డి. శాండిల్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు ఈ సర్కిల్‌కు చెందిన ఉద్యోగులలో 225 మందికి వివిధ తరగతులకు చెందిన అధికారులుగా పదోన్నతులు ఇచ్చినట్లు కూడా ఆయన తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాల నుండి 15 మందిని ప్రొబేషన్ ఆఫీసర్లుగా నియమించడాన్ని వ్యతిరేకిస్తూ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్సంఘం ప్రారంభించిన ఆందోళన పై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిషయం తెలిపారు.

ఒక ప్రాంతానికి చెందిన అధికారులను మరొక ప్రాంతంలో నియమించడం కొత్తేమీ కాదని ఇది ఈ సర్కిల్‌లోనే జరుగుతున్న ప్రత్యేకమైన విషయమేమీకాదని ఆయన అన్నారు

"బాధ్యతనికి ఈ ఉద్యోగానికు నాయకత్వం వహిస్తున్నవారిలో ఇద్దరు మొదట్లో పశ్చిమ బెంగాల్ సర్కిల్‌లో నియమితులైనారని"ఆయన తెలియజేశారు "సెలక్షన్ పరీక్షలలో వారుచూపిన ప్రతిభ ఆధారంగా ఈ నియామకాలు జరుగుతాయని అందువల్లవీరిని ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి తీసుకురావడం అన్న ప్రశ్న ఉత్పన్నంకాదని"ఆయన అన్నారు

1970వ సంవత్సరానికి జరిగిన పరీక్షలో ఈ ప్రాంతానికిచెందిన 13 మంది అభ్యర్థులు కృతకృత్యులయ్యారని వీరిని ప్రొబేషన్ అధికారులుగా ఇదివరకే నియమించారని ఆయన పేర్కొన్నారు

ఈసర్కిల్ పరిధి కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితంకాదని ఆయన చెప్పడం జరిగింది

ఆఫీసర్లు ఆందోళనను వెంటనే విరమిస్తారని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

నిజాంధ్రాబాద్ సాయంకళాశాల విద్యార్థి సంఘం సమావర్తనోత్సవం

హైదరాబాద్ నవంబర్ 22

నిజాంధ్రాబాద్ సాయంకళాశాల విద్యార్థి సంఘం సమావర్తన దినోత్సవం. కళాశాల దినోత్సవం ఈనెల 26వ తేదీన జరుగుతాయి

సమావర్తనోత్సవానికి హైదరాబాద్ సాయంకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీ పి. వి రాజగోపాల్ ప్రధాన అతిథిగా విచ్చేస్తారు.

అసెంబ్లీ పరిసరాల్లో నిషేధాజ్ఞలు

హైదరాబాద్ నవంబర్ 22 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్ విధానసభ భవనానికి ఒక కిలోమీటర్ పరిధిలో ఐదుగురులేదా అంతకన్న ఎక్కువమంది వ్యక్తులు గుమ్మికూడరాదని నగరపోలీస్‌కమిషనర్ నేడు నిషేధాజ్ఞలు జారీచేశారు. ఈ ఉత్తర్వు రేపు ఉదయం 6 గంటలనుండి యీనెల 27వ తేదీవరకు అమలులో ఉంటుంది.

సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులో ఇంజనీరింగ్ సిబ్బంది

తెలంగాణవారి సంఖ్య హెచ్చించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22

శ్రీశైలం నాగార్జునసాగర ప్రాజెక్టులలోనూ, రోడు బిల్డింగుల చీఫ్ ఇంజనీయర్ ఆఫీసులోనూ ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన సిబ్బందిని 21 నిష్పత్తిలో నియమించాలనే నూతన రాష్ట్ర ప్రభుత్వం తన పాలక విధానాలని రద్దుచేసి హైదరాబాద్ ఇంజనీర్ అసోసియేషన్ వార్షిక సమ్మేళనంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు

శ్రీశైలం ప్రాజెక్టు ఖర్చును ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు 21 నిష్పత్తిలో భరిస్తూ ఉండగా ఇదే నిష్పత్తిలో ఆయా ప్రాంతాలనుండి సిబ్బందిని నియమించకుండా దాదాపు 95శాతం సిబ్బందిని ఆంధ్ర ప్రాంతంవారినే నియోగించారనీ ఇదే పద్ధతిలో నాగార్జునసాగర్ కాలువల చీఫ్ ఇంజనీయర్ రోడ్డు బిల్డింగుల చీఫ్ ఇంజనీరు కార్యాలయాలలోకూడా నియోగించారనీ ఈ సమ్మేళనంలో ఆరోపించారు

1971-72 సంవత్సరంలో ఇంజనీర్ల అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీయుతులు కె అనంతరెడ్డి (అధ్యక్షులు) ఆర్ వి. శేషాద్రి, ఆర్. రాజగోపాల్ (ఉపాధ్యక్షులు) ఎమ్ నరసింహారెడ్డి (ప్రధాన కార్యదర్శి) జి. వెంకటరెడ్డి జి నరసింహారావు (సంయుక్త కార్యదర్శులు) జి రామన్న (కోశాధికారి)

క్రీడాభూమి

క్వీన్స్‌లాండ్‌తో క్రికెట్ పోటీలో దరల్ ఎలెవన్ గెలుపు

బ్రిస్బేన్ నవంబర్ 22 (రాయిటర్)

38 పరుగుల తేడాతో దరల్ ఎలెవన్ జట్టు క్వీన్స్‌లాండ్‌పై విజయం సాధించడంతో ఈ రెండు జట్ల మధ్య ఇక్కడ జరిగిన నాలుగు రోజుల క్రికెట్ మ్యాచ్ నేడు ముగిసింది

రెండవ ఇన్నింగ్స్‌లో క్వీన్స్‌లాండ్ 367 పరుగులు మాత్రమే సాధించి అంతా అవుటయ్యారు.

డి. సి. ఎమ్. ఫుట్‌బాల్ ఫైనల్స్ బుధవారం నాటికి వాయిదా

న్యూఢిల్లీ నవంబర్ 22 (యు ఎన్ ఐ)

రేపు ఇక్కడ జరుగవలసిన డి సి ఎమ్ ఫుట్‌బాల్ పోటీ ఫైనల్స్ బుధవారం నాటికి వాయిదాపడినవి.

నెహ్రూస్మారక హాకీ పోటీలలో నేడు రెండు మ్యాచ్‌లు డ్రా

న్యూఢిల్లీ, నవంబర్ 22 (యు ఎన్ ఐ)

ఇక్కడ జరుగుతున్న జవహర్‌లాల్ నెహ్రూ స్మారక హాకీ పోటీలో బొంబాయికి చెందిన మహేంద్ర అండ్ మహేంద్ర జట్టుకు ఆలిండియా పోలీసుజట్టుకు మధ్య జరిగిన ఆట చాలా తీవ్రంగా సాగినప్పటికీ ఎవరూ ఒక గోల్ చేయలేకపోవడంతో ఆట డ్రా అయింది

వారణాసికి చెందిన డినర్ లోకోమోటివ్ వర్క్స్ ఇండియా నాలుగుజట్లమధ్య జరిగిన మరోమ్యాచ్ కూడా డ్రా అయింది

గులామ్ అహమద్ ట్రాఫీ ఫైనల్స్ హైదరాబాద్ ఓడిపోయే సూచన

హైదరాబాద్, నవంబర్ 22 (పిటిఐ)

గులామ్ అహమద్ ట్రాఫీ న్యూఢిల్లీ జూనియర్ క్రికెట్ పోటీ ఫైనల్స్‌లో నేడు ఆటముగిసే సమయానికి తమిళనాడుజట్టు రెండవఇన్నింగ్స్‌లోనికి 60 పరుగులుచేసింది రేపు రోజంతాఆడి 50 పరుగులుచేస్తేచాలు తమిళనాడుకు విజయం లభిస్తుంది

హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్‌లో 167 పరుగులు చేసి తమిళనాడుకన్నా 6 పరుగులు మాత్రమే సాధించింది అయితే నేడు రెండవఇన్నింగ్స్‌లో 101పరుగులకే అంతా అవుటయ్యారు

395 సిమిషాలలో 11 పరుగులుచేస్తే గమిళనాడుకు విజయం లభించవలసి ఉండగా నేడు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లనష్టానికి తమిళనాడు 80 పరుగులుచేసి హైదరాబాద్‌పై విజయం సాధించడానికి సంపూర్ణ అవకాశాన్నికల్గించుకున్నది

నెహ్రూ స్మారక హాకీ పోటీలో కంబైండ్ యూనివర్సిటీస్ గెలుపు

న్యూఢిల్లీ నవంబర్ 22 (పి టి ఐ)

ఇక్కడ జరుగుతున్న నెహ్రూ స్మారక హాకీ టోర్నమెంట్స్ రెండవ రౌండ్‌లో బొంబాయికి చెందిన టాటా స్పోర్ట్స్ క్లబ్ లక్నో ఎలెవన్ జట్టుపై 2-1 స్కోరుతో విజయం సాధించింది

ఎరోమ్యాచ్‌లో లక్నోకు చెందిన ఆర్మీ మెడికల్ కార్ప్స్ జట్టుపై కంబైండ్ యూనివర్సిటీస్‌జట్టు విజయ సాధించి క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నారు

మనీలాలో వచ్చేనెల 15వ తేదీనుండి గోల్ఫ్ పోటీలు ప్రారంభం

న్యూఢిల్లీ నవంబర్ 22 (పి టి ఐ)

వచ్చేనెల 15వ తేదీనుండి మనీలాలో జరుగనున్న ఆసియా గోల్ఫ్‌రాష్ట్రియన్ చాంపియన్‌షిప్‌పోటీలలో పాల్గొననున్న ఇండియా గోల్ఫ్‌జట్టుకు మాజీగోల్ఫ్ ఛాంపియన్ ఆర్. కె పీటర్ నాయకత్వం వహిస్తారు

ఈ జట్టులో ఇంకా పి కె సేథీ, జీతమ్ జీత్‌సింగ్, మంజీత్ సింగ్ ఉన్నారు

ఐ ఎస్ మాలిక్ జట్టుకు మేనేజర్ గా వ్యవహరిస్తారు ఎన్నికైనారు

వేములవాడ సమితి స్థాయి టోర్నమెంట్

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, నవంబర్ 22

వేములవాడ సమితి స్థాయి టోర్నమెంట్ నిర్వహించడానికి సమితి అధ్యక్షులు శ్రీ సి హెచ్. భగవంతరావు అధ్యక్షతన 17వ తేదీన సమావేశం జరిగింది

నవంబర్ 27, 28, 29 తేదీలలో సమితి స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడానికి దీనుక కార్యవర్గ సభ్యులతో ఒక కమిటి ఏర్పాటైనది

అధ్యక్షులు శ్రీ సి హెచ్ భగవంతరావు సమితి అధ్యక్షులు, వేదాన కార్యదర్శి శ్రీ యాసపొద్దున బ్లాక్ మేనేజర్ కోశాధికారి శ్రీ టి రాజమోహన్ వేములవాడ సర్పంచ్ వీరు అర్గనైజర్లు: శ్రీ తిరోవన్, బిడివో

దేవరకొండతాలూకాలో పంటలకు నష్టం

ఆర్యా!

దేవరకొండ తాలూకాలో వానజాడలేరులు పూరిగా దెబ్బతిన్న పని ఇంతకు పూర్వము అనేక పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడము జరిగినది ప్రతిఏటా సకాలవర్షములు కేవలము పుణ్యవైరులేకాకుండా మాగాణిపైరులు కూడ కాలములో వర్షములు లేకపోవడములవలన మొదట దశలోనే దెబ్బతిని పొగుగిన పెరుగలేదు అంతేకాకుండా వసంతపు వర్షములు లేనందున 6 అంగాలు పత్తు పంట కూడా పండ నమ్మకములేదు కొద్దిపాటి వర్షములు కురిసినప్పటికీ ఆపంటకాలములో కురియనందున పశువుల మేత బాగుగ పడలేదు ఇలా మొత్తములో ఈ తాలుకాలో మేపుకు గడ్డిలేదు పశువుల మేత కొరతయున్నది కాబట్టి ఎవరి అసాధారణ పశువు పరిస్థితులదృష్ట్యా అక్కడక్కడ కరువు పనులు చేపట్టినప్పటికి అవి అందరికి అందుబాటులో లేవు ఇతకు పూర్వము ప్రభుత్వము కరువు సహాయ కార్యక్రమాల క్రింద పూడికపనులు పశువుల మేతకు అందజేసినసహాయము నూటికి ఇరువై అయిదు మంది రైతులకు కూడ అందలేదు ప్రస్తుతము అందజేసినవారికి సరిపోయిన సహాయము అందలేనటంలో సందేహము లేదు ఈ వరస్థితులలో అర్థిక గల్గిన పేద రైతులు ఎక్కువ మందికి సహాయము లభించలేదు మిగతా 70% మందికి సహాయము అందనందున తమ తోట పేద రైతాంగము లో ప్రభుత్వముపై విశ్వాసము సన్నగిల్లి ప్రమాదము ఏర్పడినది

ఈ తాలూకాలోని సిటివసరుల సౌకర్యములు బహుతక్కువ నూటికితొంబదిమంది రైతాంగము వ్యవసాయపు బావులపైనే ఆధారపడి సేద్యము చేయుచున్నారు ప్రతి సంవత్సరము వానసమయానికి బావుల క్రింద సాగుచేయుచున్న పొలములు 60% మేరకు సాగుచేయుచు ఆరిదిలో పూర్తి పలనాయము కమ్మకి కొద్దిమాత్రం పండలు పండుచు దెను. కాని ఈ సంవత్సరము పూరిగా వర్షాలు దెబ్బతిన్నందున రైతులు తక్కువ నీళ్ళబావులకింద పరిపెసలు వేసినారు ఈ పెద్దనీళ్ళ రైతాంగముకూడ బావులలో నీరు సరియైనకాలలో నీళ్ళు దొరుకనందున నిరాశతో ప్రభుత్వసహాయము కొరకై ఎదురుచూచుచున్నారు

దేవరకొండ తాలూకా తీవ్రమైన కరువు కాటకాలు గురి అయి ఎక్కువగా దెబ్బతిన్న ప్రాంతము పెద మునిగల్ చెన్నంపేట, కొత్తబాగం గుడిపెలి రెవెన

KA బోడియాలోనికి అనేక వేల దక్షిణ వియత్నాం సేనల ప్రవేశం

బాంకాంపెన్ నవంబర్ 22 (రాయిటర్)
అనేక వేల మంది దక్షిణ వియత్నామ్ సైనికులు సాయుధ శకటాలు ముందు నడుపగా ఆగ్నేయ కంబోడియా సరిహద్దును ప్రవేశించాయని సైనికవర్గాలద్వారా తెలియవచ్చినది

65 సాయుధ శకటాలు, 200 లక్కులను వీపావెద్ద దూసినట్లు వారు చెప్పారు. దక్షిణ వియత్నామ్‌లోనికి చొచ్చుకొని వచ్చిన కంబోడియా ప్రాంతంలో సరిహద్దు 20 మైళ్ళ దూరంలో ఓపా ఉంది

పారిస్ టీకీకు ఉత్తరాన గల కంపాంగ్ రాష్ట్రంలోని ప్రాంతాలలో ఈ సైన్యం స్థావరాలు నెలకొల్పుతుంది

శుష్క నినాదాలవల్ల పేదలకు మేలు జరగబోదు

బోధన్‌లోమంత్రి రాజనర్సింహ వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, నవంబర్ 22

బోధన్‌గంజ్‌లో గాంధీజీ విగ్రహాన్ని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ రాజనర్సింహ ఇటీవల ఆవిష్కరించారు పేదలకు, హరిజనులకు ప్రభుత్వం దానిమాంగాలు సహాయపడుతున్నాయే తప్ప కమ్యూనిస్టుల శుష్కనినాదాలు కాదనిమంత్రిగారు చెప్పారు

ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో పేదలు కాంగ్రెస్‌ను బలపరచి ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని, ప్రభుత్వం తీసుకునే చర్యలవల్ల చేసే పనులవల్ల పేదలు తప్పక లాభపడతారనీ ఆయన అన్నారు

పేదలకు ఇచ్చిన ఇంటిస్థలాలు, ఇందిరమ్మ పథకాలు ఆయన చెప్పారు

మంత్రి వచ్చినప్పుడు కమ్యూనిస్టుల ఆధీనంలో ఉన్న గుడిసెల వారు ఎర్రజెండాలు చేతబట్టుకుని ఆయనకు స్వాగతం చెప్పారు కమ్యూనిస్టుపాలికలెందిన బోధన్ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ వేముగిరిబాలయ్య మంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించారు శ్రీ అర్జుంకి రోశయ్య ఆహ్వానపత్రం సమర్పించారు

శాసన సభ్యుడు శ్రీ శ్రీనివాసరావు పేదల కోసం మునిసిపాలిటీ నిర్మించే ఇండ్లకు నిధులు విడుదల చేయాలని కోరారు.

స్థానిక నాయకులు సమావేశంలో పాల్గొన్నారు

షక్కర్‌నగర్ కార్మిక నాయకుని నిరాహారదీక్ష విరమణ

నిజామాబాద్, నవంబర్ 22

షక్కర్‌నగర్‌కు చెందిన ఐ.ఎన్.టి.యు.సి నాయకుడు మహమ్మద్ ఇబ్రాహీమ్ డాక్టర్ సలహాపై తాను 21 రోజుల నిరాహారదీక్షను విరమించారు.

మంత్రి రాజనర్సింహ ఇటీవల షక్కర్ ఫ్యాక్టరీకి వచ్చినప్పుడు ఆయన ఇందిరిక్కల్ పరామర్శ చేసి ఎద్దారు

శరణార్థుల కోసం ఫ్రాన్స్ నుండి 34 టన్నుల పాలపొడి

పారిస్, నవంబర్ 22 (ఎ.ఎఫ్.పి.)

తూర్పుబెంగాల్ శరణార్థుల పిల్లలకోసం 34 టన్నుల పాల పొడి, పండ్ తీసుకుని ఎయిర్ ఫ్రాన్స్ విమానం నేడక్కడి నుండి కలకత్తాకు బయలు దరింది. ఫ్రెంచి రెడ్ క్రాస్ తదితరుల సంస్థలు వీటిని సేకరించాయి

వచ్చే సోమవారంనాడు 2 వేలదుప్పటు అరటన్ను మందులు, శస్త్ర చికిత్స పరికరాలు పంపేందుకు ఈసంస్థలు కృషి చేస్తున్నాయి

శరణార్థుల కోసం ఫ్రెంచి రెడ్ క్రాస్ ఇంతవరకు 80 టన్నుల పాలపొడి 3 టన్నుల మందులు, 400 టన్నుల చక్కెర 2 లక్షల 50 వేలమందికి సరిపోయే కలరా నిరోధక టీకాలు పంపింది

న్యూఢిల్లీ (పి.టి.ఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఎండే ఆహారధాన్యాలలో 1 శాతం బంగ్లాదేశ్ శరణార్థులకు అవసరం అవుతాయి.

1971-72లో శరణార్థులకు 10 లక్షల 70 వేల టన్నుల ఆహారధాన్యాల అవసరం ఉన్నది.

మల్యాల సమితిలో 15 గ్రామాలలో రోడ్ల నిర్మాణానికి చర్యలు

(ఆంధ్రభూమి విలేకరి)
కరీంనగర్ నవంబర్ 22.

కరీంనగర్ జిల్లాలోని మల్యాల సమితిలో మిగులు నిధుల వద్దు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన లక్ష రూపాయలతో 17.1 కిలోమీటర్ల పొడవును ఆయా గ్రామాల ప్రజలు శ్రమదానం వ్యక్తిపై 15 ప్రాంతాలలో రోడ్లు నిర్మాణ కార్యక్రమాల నిర్వహించడానికై ఏర్పాటు చేసిన పరిశీలన సమితి అమోదించింది.

ఈ సందర్భంగా జరిగిన సమితి సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్ ఎల్ రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ పథకం క్రింద 1, పోతారంకు పిడిలు...ది రోడు-2, రామన్నపేట-రాంపూర్ రోడ్డు 3 బాకారం-పెగడపల్లి రోడ్డు 4, గొల్లపూర్ నుండి గోపులాపూర్ శివార వరకు రోడు 5 వెంగళరావుపేటలో నూరు రోడ్డు 6 యశ్వంతరావు పేటనుండి యశ్వంతరావు పేట శివారులవరకు రోడ్డు 7, బతకిపల్లి గ్రామం నుండి శివార్లవరకు రోడ్డు 8 మసాల తిర్నాపల్లి రోడ్డు తక్కెళ్ళపల్లి అనంతపల్లి రోడ్డు 10 పెద్దపల్లి ఖిల్లా నగర్ రోడ్డు 11 ప్రాథమిక సంఘం నిధులతో దాట్ల నూరు రోడ్డు 12 ప్రాథమిక సంఘం నిధులతో గోవిందపల్లి రోడ్డు 13 నరసింగపూర్ రోడ్డు 14. మల్యాల తక్కెళ్ళపల్లి రోడ్డులో బిడ్జి 15. మల్యాల - జాబితాపల్లి రోడ్డులో బిడ్జి నిర్మాణం ఉగుతుంది.

వివిధ గ్రామాలలోని హరిజనవాడలలో రోడ్డు నిర్మాణానికైకూడా సమితి నిధులను మంజూరు చేసింది

గుల్లకోటలో హరిజనవాడలో రోడ్డు నిర్మాణానికై వెయ్యి రూపాయలు, లింగాపూర్‌కు 5 వందల వెంగలాయి పేటకు వెయ్యిరూపాయలు రొడమియాలకు 3 వేల రూపాయలు, పోతారంకు వెయ్యి రూపాయలు మంజూరు చేసింది.

మల్యాలలో మహిళా మండలి భవనం నిర్మాణానికై మరో 5 వేల రూపాయలు కూడా సమితి మంజూరు చేసింది

సమితిలోని 25 చెరువులను ఒక క్రమపద్ధతిలో మరమ్మతు చేయించటానికికూడా సమితి నిధులను మంజూరు చేయాలని నిశ్చయించింది.

వరంగల్‌లో త్వరలో మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు

(ఆంధ్రభూమి విలేకరి)
వరంగల్, నవంబర్ 22

మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 8వ తేదీ నుండి 12 తేదీవరకు వరంగల్‌లో జరుగుతాయి.

ప్రజా సేవ లక్ష్యంగా ధరల పెరుగుదల నిరోధ ఉద్యమం

వినియోగదారుల సంఘానికి కేంద్ర ఆర్థికమంత్రి సలహా

న్యూఢిల్లీ, నవంబర్ 22 (పి.టి.ఐ)

భారతీయ వినియోగదారుల సంఘానికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ బి. ఎ. పాలీ నేడు ప్రారంభోత్సవం చేశారు

ఈ సంఘం ధరల పెరుగుదలను వ్యాపారంలో అక్రమాలకు అవినీతికి దిగే వారిని తిప్పుకు నాణ్యతగల సరుకులను విక్రయించే వారిని యంత్రాలు మొదలయిన సామగ్రిని విక్రయించిన తర్వాత వారికి పేర్లు చేయని వారిని ఎదుర్కొనగలదు

గత సెప్టెంబర్‌లో రిజిస్టరయిన ఈ సంస్థ ఢిల్లీలో వచ్చే సంవత్సరం ప్రారంభంలో అఖిల భారత వినియోగదారుల ప్రథమ మహాసభను ఏర్పరుచుతుంది.

అనంతరమేతే ఈసంఘం ధరల పెరుగుదల నిరోధానికి పికెటింగ్ వంటి కార్యక్రమాన్ని చేపట్టగలదని దీని అధ్యక్షులు ఎన్.కాయిషా తెలిపారు

కేంద్ర ఆర్థికమంత్రి చవాన్ ఈసంఘం ధరల పెరుగుదల నిరోధానికి తోడ్పడగలదని అన్నారు. ప్రభుత్వం నిర్విహించవలసిన కార్యక్రమాలు లేక తీసుకోవలసిన చర్యలకు ప్రత్యామ్నాయంగా ఈసంస్థ పెర్పడిన దని తలచరాదని ధరల పెరుగుదల సమస్యను ఈ విధంగా ఎదుర్కొనడంవల్లనే సత్ఫలితాలను సాధించగలమని ఆయన అభిప్రాయపడినారు

ఈసంఘం రాజకీయాలకు అతీతంగా నిర్మాణాత్మకంగా పనిచేసేలా చూడాలని దీని నిర్వాహకులకు ఆర్థికమంత్రి సలహా ఇచ్చారు ఈన మూడికి శాఖలను పాంతీయ ప్రాతిపదికపైగాని లేక కొన్ని సందర్భాలలో పరిశ్రమలవారీగా కాని ఏర్పాటుచేయాలని కేంద్ర ఆర్థికమంత్రి సలహాఇచ్చారు పెద్ద పట్టణాలు మహానగరాలలో వాడుక ప్రాతిపదికపైకూడా దీనిశాఖలను ఏర్పాటుచేయవచ్చని ఆయన అన్నారు.

ఈ సంఘం తీసుకొనే నిర్ణయాలలో పాలుగా చేయడానికై ఆయా ప్రాంతాలలోని టోకు వ్యాపారస్తులను చిల్లర వర్తకులను దీని సమావేశాలకు ఆహ్వానించాలని చవాన్ సూచించారు

అమెరికా, బ్రిటన్, కెనడా ఆస్ట్రేలియా వంటి దేశాలలో వినియోగదారుల ఉద్యమం బాగా వేళ్లు పాతుకొనిపోయినదని, భారత దేశంలో కూడా ఈ ఉద్యమం బాగా బలపడి వ్యాపారులు ఉత్పత్తిదారులు ఈ సంఘం తీసుకొనే నిర్ణయాలను అంగీకరించే స్థితిలోనికి తీసుకొనిరావాలని కేంద్ర ఆర్థికమంత్రి అన్నారు

ప్రజలలో ఈఉద్యమంపట్ల విశ్వాసాన్ని జనించేయాలని సంఘ సభ్యులు కార్యకర్తలు దీనిని సేవార్థంగా తీసుకొనాలి కాని వృత్తిగా చేసుకొనరాదని చవాన్ సలహా ఇచ్చారు

ప్రస్తుతానికి ఈ ఉద్యమం ధరలపెరుగుదల నిరోధానికి పరిమితం అయినా మున్ముందు కనిపనులనాణ్యత, విక్రయం తర్వాత చేయవలసిన రిపేర్లు, నాణ్యతను బట్టి ధరలను మదింపుచేయడం మోసపు అర్థరయిజ్ మెంట్లను నిషేధించడం వంటి అంశాలను చేపట్టాలని చవాన్ కోరారు

ధరలపెరుగుదల వ్యాపారంలో అక్రమ చర్యల నిరోధానికి పభుత్వంకేవలం వినియోగదారు ఉద్యమంపైనాధారపడదలచడం లేదని, శాసనాల శిక్షణద్వారానేకాక ఇట్టి ఉద్యమంవల్ల అధిక పయోజనంఉంటుందని అలీయమైన పజాభిప్రాయాన్ని సృష్టించడం ద్వారా కొన్ని అక్రమాలను నిరోధించవచ్చని ఆయన అభిప్రాయపడినారు

వివిధ సరుకుల కొరతలను ఉగ్గించడానికి వ్యాపారస్థులు, జనితాసరకు సరుకులనుకొని దాచిఉంచి కృత్రిమకొరతలను సృష్టించకుండా ఉండటానికి ప్రభుత్వం ఈ మధ్య పెక్కు చర్యలను తీసుకున్నదని చవాన్ వివరించారు

ప్రభుత్వం ప్రణాళికేతర వ్యయాన్ని అవధానమైన పనులపై చేసే వ్యయాన్ని ఐదు శాతం తగ్గించినదని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అట్టి చర్యలే తీసుకున్నాయని ప్రభుత్వ పరపాటి వ్యవసాయ అభివృద్ధి పరుస్తున్నాయని చవాన్ తెలిపారు

స్వర్ణ నియంత్రణ వల్ల బంగారం అక్రమ వ్యాపారం పెరుగుదల

ప్రతాప్‌గఢ్, నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

స్వర్ణనియంత్రణ ప్రవేశపెట్టడం తరువాత బంగారం అక్రమ దిగుమతి అక్రమ వ్యాపారం పెరిగిపోయినదని అఖిల భారత స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు శ్రీ గోవిందాచారి చెప్పారు.

స్వర్ణ నియంత్రణ ప్రవేశపెట్టకానికి ముందు మన దేశంలో ఈ రకమైన అక్రమవ్యాపారం ఏటా యాభైకోట్లకు ఏనాడూ మించలేదు కాని నేడు 2 వందల కోట్ల రూపాయలమేరకు పెరిగిపోయిందని శ్రీ యం. గోవిందాచారి నేడు స్వర్ణకారుల మహానభలో వివరించారు.

స్వర్ణనియంత్రణవల్ల స్వర్ణకారులువృత్తి కోల్పోయారనీ వారి జీవితం దెబ్బతిన్నదని ఆయన అన్నారు

స్వర్ణనియంత్రణ నిబంధనలను తొలగించాలని కోరుతూ స్వర్ణకారులు ఈనెల 25వ తేదీన పార్లమెంటు ఎదుట ప్రదర్శన జరుపుతారనీ ఈ ప్రదర్శనలో పాల్గొనడానికై దేశం నలుమూలలనుండి లక్ష మంది స్వర్ణకారులు ఢిల్లీ వస్తారని ఆయన ప్రకటించారు

అణుశక్తిపై తెలుగులో ఉత్తమ రచనకు వెయ్యి రూపాయల బహుమతి

హైదరాబాద్, నవంబర్ 22 (పి.టి.ఐ)

వైజ్ఞానిక రంగానికి సంబంధించిన విషయంపై తెలుగులో గ్రంథ రచనను ప్రోత్సహించే నిమిత్తం "అణుశక్తి దాని ప్రయోజనాలు" అన్న అంశంపై ఉత్తమ రచనకు 1000 రూపాయల బహుమతి ఇస్తామని ఆంధ్రప్రదేశ్ విజ్ఞాన శాస్త్ర అకాడమీ ప్రకటించింది

రచయితలు తమ రచన ప్రతులు ముందిచిన 1972 నవంబరు 30వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రచురణల సంపాదకునికి పంపాలని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

వివాహం

హైదరాబాద్, నవంబర్ 22

కేంద్ర సోషలిస్టు పార్టీ ఎంపీ శ్రీయుత నారాయణ కుమారుడు శ్రీ సూర్యప్రకాశ్ రావుతో వరంగల్‌కు చెందిన డాక్టర్ బి. వెంకటాద్రి కుమార్తె వనమాలకు నిన్న తెల్లవారుజామున బాకారమ్‌లో జరిగిన వివాహానికి విచ్చిన సినీనటుడు శ్రీ ఎన్. టి. రామారావు ఆయన కొడుకు, కోడలు, మాజీ మంత్రి కొండాలక్ష్మణ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ శ్రీ కంకర్ జీ. సుప్రసిద్ధ కవులు సి. నారాయణరెడ్డి సినీ నిర్మాత శారదాదేవి మొదలగువారు వధూవరులను ఆశీర్వదించారు,

ఈ సందర్భంలో యువతీ మండలి భవనంలో సాయంత్రం శ్రీమతి విజయలక్ష్మి, శ్రీరామకృష్ణదాస్ గానకచేరీ, విలియమ్ బీలెండ్ బ్రిగిల్లు సిత్యుల బాడ్మింటన్ పోటీలు జేసు మాదవ్ కార్యక్రమం జరిగినవి.

భూసంస్కరణల వల్ల సిరిమావోఆస్తి కూడా స్వాధీనం

కొలంబో, నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

సంపన్నులకు పేదవారికి మధ్య వ్యత్యాసాలు తొలగించడంకు శ్రీలంక ప్రభుత్వం ప్రతిపాదించిన సామాజిక, ఆర్థిక సంస్కరణల వల్ల ప్రధానిశ్రీమతి భండారు నాయకేకు వ్యక్తిగతంగా నష్టం వాటిల్లుతుంది

శ్రీమతి భండారు నాయకేకు ఆమె కుటుంబానికి కలిపి 4 వేల హెక్టార్ల భూమి ఉన్నట్లు తెలిసింది ఆనలో కొలంబోలోని రోజ్‌మెరీ ప్రాంతంలో గల రెండు పెద్దభవనం కొలంబోకు 42 మైళ్ళలోగల హోరాగోల్ ఎస్టేటు, ఉన్నాయి ఇవి ఆమెకు తరతరాలుండి లభించాయి

అయితే సిరిమావోభాగం భూములు ఆమె పూర్వీకుల స్వస్థలంఅయిన బాగోడాలోఉన్నాయి. ఈభూములు ఆమెకు ఆమె తండ్రి బర్నెస్‌రత్నాతో నుండి లభించాయి

వీటిలోకొంత భాగంలో రబ్బరు, తేయాకు తోటలు ఉన్నాయి.

ప్రభుత్వం ప్రతిపాదించిన భూసంస్కరణలలో భూపరిమితికి గరిష్ఠ పరిమితి విధించడంకూడా ఒకటి

గరిష్ఠ పరిమితి కేవలం ప్రైవేటు భూములకు మాత్రమే వర్తిస్తుంది మిగులు భూములను ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి స్వాధీనం చేసుకుంటుంది. వీటిని గ్రామాలను విస్తృతీకరించే దుకు నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు వినియోగిస్తారు.

గంగా-కావేరినదీజలాల గ్రిడ్ నిర్మాణ సమస్యపై పరిశీలనకు త్వరలో సమితి బృందం రాక

రాజ్యసభలో మంత్రి కె. ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 22 (పి.టి.ఐ, యు.ఎన్.ఐ)

గంగా-కావేరినదీజలాలను కలుపుతూ జాతీయ నదీ జలాల గ్రిడ్ నిర్మాణం విషయాన్ని పరిశీలించి అభిప్రాయం తెలియచేసేందుకు కుటుంబ సంక్షేమ శాఖ సమితి సభ్యుల బృందం త్రిసభ్యులు మొదటివారాలలో మన దేశానికి వస్తుందని భావిస్తున్నారు

విద్యుచ్ఛక్తి, సిడిపారుదలశాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్ రావు రాజ్యసభలో ఈ విషయం వెల్లడించారు.

ఇటువంటి పథకాలు భారతదేశం ఇంతకు ముందెన్నడూ చేపట్టలేదు గాబట్టి దీని విషయంలో సమితి సభ్యుల అభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు ఆయన తెలియజేశారు

ప్రాజెక్టు గురించి భారతీయ ఇంజనీర్లు ఇదివరకే పార్థమిక నివేదికను తయారు చేసారని అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల కలుగుతున్న ప్రయోజనం ఎంతుందో లేదో నన్న విషయాన్ని ఇపుడు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

సమితి బృందంతన నివేదికను 3-4 నెలలలో సమర్పించవచ్చునని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ బృందం అభిప్రాయంగనుక పాత్రకనిర్మాణానికి అనుకూలంగా ఉంటే కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి కమిషన్ విస్తృతపరిధిలో పరిశోధన జరుపుతుందని, ఇది 10 సంవత్సరాలపట్టవచ్చునని ఆయన అన్నారు. ప్రాజెక్టువని 1972లో ప్రారంభంకావచ్చునని ఆయన తెలియజేసారు

పరీక్షా విధానంలో మార్పునకై పార్లమెంట్ సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 22 (పిటిఐ)

విశ్వవిద్యాలయాల పరీక్షా విధానంలో తీవ్రమైన సంస్కరణలు జరగాలని పలువురు లోక్‌సభ సభ్యులు నేడు లోక్‌సభలో విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ నివేదికపై చర్చ జరిగిన సందర్భంలో కోరారు.

ప్రస్తుతమున్న పరీక్షా విధానాన్ని రద్దు చేసి సంవత్సరమంతా విద్యార్థులు పరీక్షిగా విద్యార్జన చేయాలనే విషయం ఆధారంగా వారి విద్యార్జన పాటవాన్ని లెక్కకట్టాలని వారు సూచించారు

పరీక్షా విధానంపై విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సెలర్లు సమావేశం చేసిన సిఫారసులు విద్యార్థులకు ఆమోదయోగ్యంగా ఉన్నప్పటికి వాటిని అమలుజరిపించటంలో విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ ఎంతమేర శ్రద్ధ వహించలేదో తెలియజేయాలనిసోషలిస్టు నాయకుడు శ్రీమధుదండావతే కోరారు.

మంచి విలువలుకల కమ్మని రుచి
48 పైసలకు 10
ప్లేయర్స్ నేవీ బ్లూ



ఈ ధర మించదు
48 పైసలకు 10
5 పైసలకు 1
(స్థానిక పన్నులు అదనం)

ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్‌వారి శ్రేష్ఠమైన వస్తువు

High time you had a high time with
Arlem Beer

You deserve a fine, manly beer. Perky Pilsner or lively Lager—Arlem offers you both. Some people tell us that Arlem tastes like the finest beer from Europe. We prefer to say that Arlem tastes like Arlem—a fine beer like ours is incomparable. True, we brew it from the choicest imported hops; we use the finest equipment secured from Czechoslovakia, and a Czech brewmaster is assisting us. Yet the taste is unique—the ultimate quest of a beer connoisseur.

Arlem Pilsner Beer
Arlem Lager Beer

Pilsner Breweries India Ltd., Arlem, Goa.
Chowgule Industries Private Limited • Bombay • Hyderabad • Ernakulam • Bangalore • Goa

శ్రీ. పురుషుల గుప్త వ్యాధుల విషయమై ఖాది టానిక స్వయంగా పట్టిగానీ, వ్రాసిగానీ సంప్రదించండి:

డాక్టర్. ఎమ్. హెచ్. భోఖర్ (గవర్నమెంట్ రిజిస్టర్డ్) నూతననోట్సు హౌసికి, నూతనశక్తికి నలుపాలు తీసుకోండి ఉత్పత్తిదారులు రహస్యంగా పుంజరుగును సమయం: ఉ 8 నుంచి రాత్రి 8-00 వరకు ఫోన్. నం. 24663

భోఖర్ డిస్పెన్సరీ

మొదటి అంతస్తు, దీపక్ మహల్ ఎదుట కాచిగూడ, హైదరాబాద్

పెండరు నోటీసు

ఏటూరునాగారం పంచాయతీ సమితి

జిల్లా వరంగల్

ఆర్.సి నెం. D3/TD/PP/3086/71

Dt. 17-11-1971.

వరంగల్ జిల్లా, ఏటూరునాగారం పంచాయితి సమితి ఆఫీసుకు, మారుతీ హోండ కంపెనీ స్ప్రేయర్లు 14 లీటర్ల కెపాసిటీ కల్గినటువంటివి (అమెరికన్ స్ప్రింగ్ వర్క్స్ స్ప్రేటేక్ లిమిటెడ్) కావల్సి యున్నవి పెండర్లు 5-12-71లోగా ఈ ఆఫీసుకు అందవలయును.

ఈ దిగువ అధికారి ఎట్టి కారణములు చెప్పకుండా పెండరులను తృణీకరించుటకు అధికారము కల్గియుండును.

ఆర్డరు ఇచ్చిన తేదీనుండి వారము రోజులలోగా స్ప్రేయర్లు సరఫరా చేయవలయును

అసిస్టెంట్ కలెక్టర్ అండ్ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, పంచాయతీ సమితి, ఏటూరు నాగారం.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటోమిక్ ఎనర్జీ

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్

పెండరు

నెం: ఎన్. ఎఫ్ సి ఎ/III/18

ఆఖరు తేదీ: 9-12-1971

బొంబాయి-కళ్యాణ్ నుంచి న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ వరకు అటుఇటు ఆర్డన్/కోడ్ నిలింద్రను రవాణా చేయడానికి పేరొందిన రవాణా కంట్రాక్టర్ల నుండి ఒక ఏడాది కాలానికి పెండర్లను స్టోర్స్ ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, పోలారి, హైదరాబాద్-40, వారు భారతాధ్యక్షుని తరఫున రనింగ్ కాంట్రాక్టు పద్ధతిలో తీసుకుంటారు. పెండరు డాక్యుమెంట్ ఖరీదు 10-00 ఈ మొత్తాన్ని ఎకౌంట్స్ ఆఫీసరు వారి పేరిట సికింద్రాబాద్‌లోని హెడ్ పోస్టాఫీసులో చెల్లుబడి అయ్యేటట్లు క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరు రూపంలో పంపి పెండరు ఫారాలను పైన తెలిపిన చిరునామాలో న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ఎకౌంట్స్ ఆఫీసరు నుంచి 4-12-71లోగా పొందవచ్చును. ఏ కారణం చూపకుండా ఏ పెండరునైనా భాగాలుగా గాని, పూర్తిగాగాని స్వీకరించడానికి, నిరాకరించడానికి అధికారాలున్నవి.

davp-645(158)/71

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటోమిక్ ఎనర్జీ

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్

పెండరు నోటీసు

నెం ఎన్ ఎఫ్ సి/సి/III/18

ఆఖరు తేదీ 10-12-1971

హైదరాబాద్, సికింద్రాబాద్ రైలు స్టేషన్లను చి, ఉంటనగరాలలో వివిధ ప్రాంతాల నుంచి పామాన్ క్లియరెన్సు, రవాణాలకు ఒక సంవత్సరం కాలానికి రనింగ్ కాంట్రాక్టు చేసుకోవడానికి సీలువేసిన పెండర్లను హైదరాబాద్-40, పోలారీలోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ స్టోర్స్ ఆఫీసర్ వారు భారతాధ్యక్షుని తరఫున తీసుకుంటారు పెండరు తపరు మీద పెండరును ఆఖరు తేదీని వ్రాయాలి. పెండరు డాక్యుమెంట్లను పైన తెలిపిన చిరునామాలోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ఎకౌంట్స్ ఆఫీసరు నుంచి 4-12-1971లోగా పొందవచ్చును. పీజీ ఖరీదు రూ.10/- ఈ మొత్తాన్ని ఎకౌంట్స్ ఆఫీసరు వారి పేరిట సికింద్రాబాద్ హెడ్ పోస్టాఫీసులో చెల్లుబడి అయ్యేటట్లు క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరు రూపంలో పంపాలి.

davp-645(159)/71

యుద్ధానికి సిద్ధంగా ఉండాలన సైన్యాలకు సాదత్ ఆదేశం

కెయిరో, నవంబర్ 22 (రాయిటర్)

శాంతియుతపరిష్కారావకాశాలన్ని నమసిపోయిన మన యుద్ధానికి సిద్ధం కావలసిందిగా ఈజిప్టు సైన్యాలనూ, వైమానిక దళాలనూ ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ హెచ్చరించారు

మనభూమిని, గౌరవప్రతిష్ఠలనూ తిరిగి పొందడానికి పోరాటంతప్ప మనకు మరో మార్గం లేదని వైమానికశాఖాధికారుల్ల సమావేశంలో ఆయన ప్రకటించినట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ పేర్కొన్నది

పోరాటానికి ఈజిప్టునిర్ణయించుకున్నట్లు ప్రెసిడెంట్ సాదత్ పునరుద్ఘాటించారని కూడా ఈ వార్తాసంస్థ పేర్కొన్నది

అంతకుముందు రెండురోజులపాటు సూయెజ్ కాలువ వెంటనున్న సైనికాధికారులతో శ్రీ సాదత్ గడిపారు దానున్న యుద్ధంలో వైమానిక శాఖాధికారులు వహించేపాత్ర బృహత్తరమైనదని ప్రజల ఆశలన్నీ వారిపైనే ఉన్నాయనీ, వైమానిక శాఖాధికారుల సమావేశంలో ఆయన ప్రకటించారు

అమెరికాతోనూ, తదితర దేశాలతోనూ ఈజిప్టు సంబంధాలను నెలకొల్పుకొని పరిస్థితి పూర్వావస్థలను వివరిస్తూ వచ్చినిని అయితే అమెరికా ఇంతకాలం ఈ విషయాన్ని పట్టించుకోనే లేదన ఆయన అన్నారు.

'ఇజ్రాయిల్‌కు అనుకూలంగా తన ధోరణిని అమెరికా ఇదివరకే నిర్ణయించుకున్నదని మాకు తెలుసు. ప్రపంచం ముందు ఈ అబద్ధాలన్నిటినీ ప్రకటించవలసిందిగా మాతమే కోరుతున్నాం' అని సాదత్ అన్నారు

ఒక వైపు యుద్ధ సన్నాహాలు జరుగుతుండగా ప్రెసిడెంట్ సాదత్ ఈ యుద్ధం హెచ్చరిక చేశారు. గతరాత్రి కైరో నగరంలో దీపాలను గుడ్డిగా వెలిగించారు. అయితే ఇది యుద్ధ సన్నాహంలో భాగమా సాంకేతిక లోపాలవల్ల అయినదీ వెంటనే తెలియలేదు జూన్ 1.67 యుద్ధకాలంలో విధించిన బ్లాక్ అవుట్‌ను ఇంత పరకు ఎత్తి వేయలేదు. అయితే ఇటీవలి కాలంలో దానిని కఠినతరంగా అమలు జరుపలేదు.

ఆధునిక యుగంలో నైతిక పర్తన ప్రాధాన్యత

సర్వీసు కమీషన్ అధ్యక్షుడు శంకర్‌జీ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, నవంబర్ 22

శాస్త్ర, సాంకేతికరంగాలు ఎంతఅభివృద్ధిపొందినా మానవ సంవేదనలలో హెచ్చుతులేవని మనిషికి నైతికవర్తన ముఖ్యమైనదని. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ అధ్యక్షులు శ్రీ శంకర్‌జీ ఇటీవల సికింద్రాబాదులోని దర్బార్ హాలులో భూగోళశాస్త్రానికి ప్రాముఖ్యత వంటేనూ అన్నారు

దేశవిదేశాలు గీయడంలో అక్కడ్రాజ్య సమితినిపుణుడు ప్రొఫెసర్ జె. జి కావే ప్రధానఅతిథిగా పాల్గొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భూగోళశాస్త్ర విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్ ఎమ్ అలం అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ స్వతంత్రరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు

రేపు ఆర్ట్స్ కాలేజీలో టెలివిజన్‌పై చలనచిత్రాల ప్రదర్శన

హైదరాబాద్ నవంబర్ 22

టెలివిజన్‌తోనూ వివిధ వారా విధానాలపై నాలుగు చలనచిత్రాలను ఈనెల 24న మధ్యాహ్నం 3 గంటలకు ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ భవనం 57వ గదిలో జర్నలిజంశాఖ ఆధ్వర్యంలో ప్రదర్శిస్తారు

నగరంలోని మాక్స్‌ముల్లర్ భవన్ సహకారంతో ఉస్మానియా జర్నలిజంశాఖ ఈ చిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేసింది

ఆసక్తికలవారందరూ ఈ ప్రదర్శనకు హాజరు కావచ్చు. అందరికీ ప్రవేశం ఉచితం.

యు.పి.లోని మాజీ మహారాజులకు కమతాల పరిమితి మినహాయింపు

న్యూఢిల్లీ, నవంబరు 22 (యు.ఎన్ ఐ)

ఒక్క ఉత్తరప్రదేశ్‌లో తప్ప మిగతా ప్రాంతాలలోని మాజీ సంస్థానాధీశులకు కూడా భూకమతాల గరిష్ఠ పరిమితి శాసనాలు వర్తిస్తాయని వ్యవసాయశాఖ సహాయ మంత్రి షిండే నేడు లోక్‌సభలో తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లో మాత్రం సంస్థానాధీశులకు ఆశ్రితులను వర్తించకుండా మినహాయింపు లభించ చేసారు.

మూలశంకకు
త్వరగా
సమర్థమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL-327 TEL

పురపాలక సంఘము కార్యాలయము

భువనగిరి.

ప్రకటన

ఇందుమూలమున సమస్తజనులకు తెల్పునదేమనగా పురపాలక సంఘము తరపున నిర్మించబడిన హోటలు బిల్డింగు అద్దెకుయిచ్చుటగురించి దని 30-11-1971 ఉదయము 11 గంటలకు కార్యాలయ ఆవరణలో వేలము యేర్పాటు జేయనైనది. ఎవరైన ఇట్టి భవనము హోటల్ నడిపే నిమిత్తముఅద్దెకుతీసుకోదలచినచో పైతేదిన వచ్చివేలములో పాల్గొనవచ్చును. ఇతర నిబంధనలు కార్యాలయములో ఆఫీసు సమయములో తెలిసికొనవచ్చును.

పి. అనంతకిషన్‌రావు

కమీషనర్.

పురపాలక సంఘము భువనగిరి

తెల్ల వెంట్రుకలు
సహజమైన నలుపురంగుకు మారును
ఫరిస్తా
బ్లాక్ హెయిర్ డై

నిశ్చయమైన రంగు
ఇండియా అంతటా లభిస్తుంది.
మేలైన ప్రాడక్టు
పి. ఎల్. జె. అండ్ కంపెనీ
10191 నబాబ్‌గంజ్, ఢిల్లీ-6.

నవభారత్ టైమ్స్‌పై హక్కుల తీర్మానం ఉపసంహరణ

న్యూఢిల్లీ, నవంబర్ 22 (యు ఎన్.ఐ)

ఢిల్లీనుంచి వెలువడే నవభారత్ టైమ్స్ పత్రిక తనకు దురుద్దేశాలు ఆపాదించిన దని ఆరోపిస్తూ లోక్‌సభలో అధికార కాంగ్రెస్ సభ్యులు శ్రీ బి.వి. మౌర్య ప్రవేశపెట్టిన హక్కుల తీర్మానాన్ని ఉపసంహరించుకోనటు స్పీకర్ శ్రీజి.ఎస్ ధిలాన్ తెలిపారు

శ్రీ మౌర్య ఆదేశంపై ఆ పత్రిక సంపాదకుడు ఆయనకు క్షమాపణ తెలుపుతూ దానిని ప్రకటించారని శ్రీ ధిలాన్ వివరించారు

దానిపై శ్రీ మౌర్య ఈ సమస్యను ఇంతటితో ముగించవలసిందిగా కోరినట్లు ఆయన తెలియజేశారు.

వివాహానికి కనీస వయః పరిమితి హెచ్చింపునకు యోచన

న్యూఢిలీ నవంబర్ 22 (యు ఎన్ ఐ)

జనాభా రేటు పెరిగి పూంతా సిరోధించేనిమిత్తం వివాహానికి కనీసవయోపరిమితిని హెచ్చించే విషయాన్ని పరిశీలిస్తున్నదని ఆరోగ్యశాఖ సహాయ మంత్రి డి పి ధర్మాపాధ్యాయ నేడు లోక్‌సభలో తెలిపారు.

ఉగాండా-టాంజానియా సరిహద్దుల మధ్య నిర్బంధాల ఎత్తివేత

ముటకుల, నవంబర్ 22 (ఎ.పి.)

నాలుగు నెలల క్రితం మూసివేసిన ఉగాండా, టాంజానియా సరిహద్దును నేడు తిరిగి తెరిచారు.

సరిహద్దులోని ఈ పట్టణంలో ఉన్న ఒకేఒక్క వీధి అడ్డంగాకట్టిన రిబ్బన్‌ను ఉగాండా అధ్యక్షులు ఇదీ అమిన్ శతత్రిరించడంతో లాంఛనంగా సరిహద్దును తెరవడినట్లయింది

ఈ సరిహద్దును తమ దేశంకొరకు తగువు తునికొరకు తెరుస్తున్నామని ఆయన అన్నారు.

ఉగాండా-టాంజానియా సరిహద్దును తెరవడి కార్యక్రమాన్ని కెన్యా విదేశాంగ మంత్రి సిజొరోగముంగై అధ్యక్షమంత్రి మువైకిబాకి విద్యుక్తత్తి కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి రోనాల్డ్ ఎన్‌గలు తిలకించారు

ఉగాండా అధ్యక్షులు ఇదీఅమిన్ తమ పనంగాలో టాంజానియాతో తమదేశం నేరుగా టెలిఫోన్ విమాన సేవలనిర్వర్తించు సంబంధాలను ఏర్పరచుకోనవున్నట్లు తెలియచేశారు. గత సుప్రభాతం నైరోబీలో కెన్యాఅధ్యక్షులు జోమో కెన్యాటాతోచర్చలు జరిపిన అనంతరం ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు అమిన్ తెలిపారు.

బంగ్లాదేశ్ సమస్యకు పరిష్కార సాధనలో సమితి వైఫల్యం

న్యూయార్క్ టైమ్స్ నిశిత విమర్శ

న్యూయార్క్, నవంబరు 22 (ఎ. పి.) (పి టి ఐ)

పాకిస్తాన్‌లోని రాజకీయ సంక్షోభ కారణంగా ఇదివరలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి జనరల్ ఉథాంట్ పేర్కొన్న బంగ్లా సమస్యను సమూలంగా చేదించి పరిష్కరించే ప్రయత్నం చేయటంలో ఐక్యరాజ్యసమితి విఫలమౌతున్నదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక విమర్శించింది.

భారత ఉపఖండంపై మానవ సమాజానికి కలిగిన పెద్ద గాయాన్ని ఏమోమాయలు కట్టుకట్టి చికిత్స చేయటంలో రాజన్నట్లు వ్యవహరించిన ఐక్యరాజ్యసమితి తన పరిధుల్లో తీవ్ర వైఫల్యాన్ని పొందబోతున్నదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక సంపాదకీయం వివరించింది

భారత-పాకిస్తాన్‌లు యుద్ధానికి సర్వసన్నద్ధమై సమయంకోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఐక్యరాజ్యసమితి తమ స్థానం స్థిరంకోసమై పాకిస్తాన్ ప్రభుత్వం పై తిరుగుబాటు కొనసాగించి 6 కోట్ల 60 లక్షల మందిని బంగ్లాదేశ్‌లో వదలి భారత సరిహద్దులకు పారిపోయి వచ్చిన 90 లక్షల మంది శరణార్థులకు సహాయ కార్యక్రమాల నిర్వహణకు తోడ్పడటం ఎలాగా అని మాతమే ఆలోచిస్తూ కాలం గడుపుతున్నదని ఆ సంపాదకీయం పేర్కొన్నది.

తూర్పు పాకిస్తాన్‌లో రాజకీయ పరిష్కారానికై ఐక్యరాజ్యసమితి పాకిస్తాన్‌పై ఒత్తిడి తేవాల్సిఉన్నది. అయితే ఆ రాజకీయ పరిష్కార మనేది ఏదో వ్యర్థమైన రాజకీయపు ఏర్పాట్లకు తాపీయటం ద్వారా కాక యిదివరలో జాతీయ అసెంబ్లీకి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన బంగ్లా నాయకులతోమా, ప్రస్తుతం పాకిస్తాన్ ఖైదులో ఉంచిన శ్రీ షేక్ ముజిబుర్ రహమాన్‌తోనూ పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ రాజకీయ పరిష్కారాన్ని చేసుకోనేట్టు ఒత్తిడి తేవాల్సిఉందని ఆ పత్రిక సంపాదకీయంలో స్పష్టంచేసింది.

ఇలా రాజకీయ పరిష్కారం ఏర్పడినప్పుడు మాతమే శరణార్థులుగా వచ్చిన బంగ్లాదేశ్ ప్రజలందరూ తిరిగి తమ స్వస్థలాలకు వేడుకొనగల్గుతారు ఇట్టిరాజకీయ పరిష్కారాన్ని ఐక్యరాజ్యసమితి సాధించగలిగినప్పుడు మాత్రమే భారత-పాకిస్తాన్ మధ్య యుద్ధ ప్రమాదానికి విరమణ జరిగి బంగ్లా శరణార్థులకు రక్షణ కల్పించినట్లు కాగల్గుతుంది. అని న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయం వివరించింది.

పెనుకబడిన తరగతులవారికి మేలుచేసే పి. వి. ప్రభుత్వం

నిజామాబాద్‌లో మంత్రి రాజనర్సింహ వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, నవంబర్ 22

రాష్ట్రంలో శ్రీ పి. నరసింహారావు నాయకత్వంలో ఏర్పడిన కొత్తమంత్రివర్గం వెనుకబడిన తరగతుల వారిపట్ల జాలా సానుభూతి కలిగి ఉన్నదనీ పేదలకుమేలు జేకూర్చే పనులు ఎన్నో చేయగలదని మున్ముందు ఆచరణలో అని కనబడతాయని రాష్ట్ర గృహ నిర్మాణ శ్రీడాశాఖల మంత్రి శ్రీ రాజనర్సింహ అన్నారు

శ్రీ రాజనర్సింహ గత బుధవారంనాడు ఇక్కడికి వచ్చినప్పుడు సారంగపురం గ్రామంవద్ద కార్మికులు ఆయనకు ఘన స్వాగతమిచ్చి బాజా భజంత్రీలతో ఊరేగించారు కార్మికనాయకుడు పి వెంకయ్య తదితరులు ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎడ్ల ముత్యంరావు అధ్యక్షత వహించారు.

శ్రీ పి.వి నరసింహారావుమంత్రివర్గంలో వెనుకబడిన తరగతులకు ఇదివరకెన్నడూ లేనంత ప్రాతినిధ్యం ఉన్నదని శ్రీ రాజనరసింహ అన్నారు. భూపరిధిలేని పేదలకు బంజరుభూములను, ఇండ్లస్థలాలను ప్రభుత్వం కేటాయిస్తున్నదని ఆయన అన్నారు పేదవారే కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారు గనుకవారి అవసరాలను చూడడం ఆ ప్రభుత్వవిధి అని ఆయనఅన్నారు.

మంత్రులు పర్యటనకువెళ్ళిన ప్రతిచోట హరిజనవాడలకువెళ్ళి పేదవారి కష్టసుఖాలను తెలుసుకోవాలని నిర్ణయం తీసుకొన్నట్లు ఆయన వెల్లడించారు.

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి. దశరథరావు ఐ ఎన్ టి యు సి నాయకుడు శ్రీ కె ఎం. ఖాన్, శ్రీ నంజిపరావు తదితరులుకూడా ప్రసంగించారు

1971-72లో 43 లక్షల టన్నుల బియ్యం సేకరణ

మంత్రి షిండే సూచన

న్యూఢిలి, నవంబర్ 22 (పి.టి.ఐ)

దేశంలో వరదలు అనావృష్టివల్ల పంటలకు నష్టం కలిగినా 1971-72 సంవత్సరంలో 43 లక్షల టన్నులబియ్యాన్ని సేకరించడానికి ప్రయత్నం జరుగుతుంది వర్తమాన సంవత్సరంలో ప్రభుత్వం బియ్యంసేకరణకై నిర్ణయించిన లక్ష్యం ఇది అని కేంద్రవ్యవసాయశాఖ సహాయ మంత్రి ఎ పి. షిండే నేడు లోక్‌సభలో తెలిపారు.

1971 అక్టోబర్ ఆఖరువరకు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపద్దకల బియ్యం నిలువలు 18 లక్షల టన్నులని ఆయన హెచ్. కె. ఎల్. భగత్‌కు తెలిపారు.

శ్రీ వెంకటసుబ్బయ్య వేసిన మరొక ప్రశ్నకు మంత్రి ప్రాతమూలకంగా సమాధానమిస్తూ ఈ సంవత్సరం పరివంట సంతృప్తికరంగానే ఉండగలదని భావిస్తున్నామనీ సాధారణ అవసరాలకు ప్రస్తుతం కల నిలువలు సరిపోగలవని తెలిపారు.

ఈవరకే దిగుమతిచేసుకొన్న 2 లక్షల 88 వేల టన్నుల బియ్యంకాక డిసెంబరు ఆఖరులోగా 2 వేల టన్నులబియ్యం అందగలవని శ్రీ షిండే తెలిపారు.

టీచర్ల నియామకానికై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి

40 మందికి గాయాలు

కోజికోడ్, నవంబర్ 22 (పి.టి ఐ.)

ప్రభుత్వ కాలేజీలో పరికొందరు అధ్యాపకులను నియమించాలని కోరుతూ ప్రదర్శన జరుపుతున్న ఈ కాలేజి విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు నేడు లాఠీచార్జీ చేయగా నంబై మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు.

విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌తోసహా పన్నెండు మంది పోలీసులు గాయపడ్డారు. గాయపడినవారిని వైద్యచికిత్సకై ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు

మరికొంతమంది అధ్యాపకులను నియమించాలని కోరుతూ కొంతకాలంగా సమ్మె చేస్తున్న విద్యార్థులు నేడు కాలేజి గేటువద్ద పికెటింగ్ ప్రారంభించగా వారినిచెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జీ చేసారు.

పోలీసులు కాలేజి ఆవరణలోకి కూడా ప్రవేశించి లాఠీచార్జీ సాగించిన ఫలితంగా ఒక క్లర్కు ఇద్దరు ఊడ్పుపనివాడు గాయపడినట్లు లెక్చరర్లు చెప్పారు.

లాఠీచార్జీ జరిగిన కొద్దిసేపట్లో ఈ కాలేజిలోకి ప్రవేశించిన పి. టి ఐ. విలేకరి కాలేజి ఆఫీసులో కాగితాలు చెల్లాచెదరుగా పడి ఉండడాన్ని ఈ కాగితాలపై రక్తపు మరకలను స్వయంగా చూసారు.

బంగ్లా సమస్యపై మనవైఖరితో సింగపూర్ ప్రధాని ఏకీభావం

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి టి.ఐ)

శరణార్థులు తమ స్వస్థలాలకు తిరిగి పోవడానికి వీలుగా బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం అవసరమన్న భారతదేశ వైఖరితో సింగపూర్ ఏకీభవిస్తున్నది.

సింగపూర్ ప్రధాని లీకువాన్‌యు నేడు సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో రెండున్నర గంటలసేపు జరిపిన చర్చలలో పైవిషయాన్ని తెలియ చేశారు, ఇతర అంతర్జాతీయ సమస్యలపై కూడా వారు చర్చించారు బంగ్లాదేశ్ సమస్యపై ఇరుదేశాల వైఖరులు ఒకేవిధంగా ఉన్నాయని అధికారవర్గాలవారు చెప్పారు

భారతదేశంలో ఐదు రోజుల అధికార పర్యటనకై నిన్న ఢిల్లీవచ్చిన లీకువాన్‌యు నేడు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకున్నారు. అంతకు ముందు ఆయన ఉపరాష్ట్రపతి శ్రీ జి.ఎస్. పాఠక్‌ను కలుసుకున్నారు.

విద్యుత్‌సౌధవద్ద నేడు రిలే నిరాహార దీక్ష ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 22

విద్యుచ్ఛక్తిబోర్డు తెలంగాణాఉద్యోగుల సంఘం చేపట్టనుండి విద్యుత్ సౌధముందు రిలే నిరాహారదీక్షలుజరుపుతారని సంఘం ప్రచార కార్యదర్శి శ్రీఎమ్.ఏ హమీద్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

ధర్మసాగరంలో నీటికొరతవల్ల వరంగల్‌కు సరఫరా తగ్గింపు

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, నవంబర్ 22

ధర్మసాగరం చెరువులో నీరు తగ్గిపోయినందువల్ల వరంగల్ నగరానికి నీటి సరఫరా తగ్గించారు.

ఇంతవరకు రోజుకు 40 లక్షలగ్యాలన్ల నీరు సరఫరా చేస్తున్నారు. ఇకముందు ముప్పయి లక్షల గ్యాలన్లే సరఫరా చేస్తారు.

అనావృష్టి ఫలితంగా ధర్మసాగరం చెరువులో మూడేళ్ళుగా నీరు చాలాతక్కువ నిల్వ ఉంటున్నది వరంగల్ నగరానికి ఈ చెరువునుండే నీరు సరఫరా చేస్తారు. కాబట్టి నీటికై ఇబ్బంది అధికమవుతున్నది.

భారత ఎగుమతి వాణిజ్యం సమస్యలపై వివరణ పత్రం

ఐరోపాఉమ్మడి మార్కెటుకు అందచేసినట్లు మంత్రివెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 22 (పి టి ఐ)

భారతదేశపు వాణిజ్య సమస్యలపై ఐరోపా ఉమ్మడి మార్కెటుకు భారత ప్రభుత్వం ఒక పత్రాన్ని అందచేసినది.

విదేశవాణిజ్య మంత్రి ఎల్. ఎన్. మిశ్రా ఈ సమాచారాన్ని నేడు రాజ్యసభలో తెలిపారు.

భారత వాణిజ్య సమస్యల పరిశీలనకై ఐరోపా ఉమ్మడి మార్కెటు భారత ప్రభుత్వం ప్రతినిధులతో కూడుకున్న ఒక ఉమ్మడి కమిటీని వేయాలని ఆలోచిస్తున్నట్టు వ్రణవముకార్ ముఖర్జీ, కుమారి కాంతా వశిష్ట వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

మాతృమూర్తులారా
మీ పిల్లల గురించి శ్రద్ధ తీసుకోండి
ఇన్‌ఫెంటోన్ గ్రైప్ వాటర్
వాడండి

పసిపిల్లల అన్ని విధములైన ఉదర వ్యాధుల నరికట్టుటలో అమోఘమైనది గ్యాస్ట్రో ఇతర అనేకవ్యాధులను నివారిస్తుంది. ఇన్‌ఫెంటోన్ గ్రైప్ వాటర్ ఉపశమనాన్ని కలిగిస్తుంది. జీర్ణశక్తికి తోడ్పడును. మీ పిల్లలను ఉల్లాసంగా, ఆరోగ్యంగా వుంచును.

తయారు చేయువారు:
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్
అజమాబాద్, హైదరాబాద్

(A.A.)

గాయాలా!
వెంటనే, వేయండి
బర్నాల్
చల్లని, చమ్మని మందు

చల్లని చమ్మని బర్నాల్ కాల్పుడు, కోతలు, పగుళ్ళకు, తూపులకు మరియు గాయాలకు సర్వ ప్రయోజనకారియైన మందు. బర్నాల్ త్వరగా సయంచేసి, సూక్ష్మ క్రిములను వంధ్యంగా నిర్మూలిస్తుంది. బర్నాల్ మంచి పెట్టదు. అది చల్లగా, చమ్మగా ఉంటుంది. పేగిరిన చర్మాన్ని సరిజేయటంలో ప్రకృతికి తోడ్పడుతుంది.

బర్నాల్ 40 సంవత్సరాలకు పైగా అసంఖ్యాక గృహాలలో విశ్వసనీయమైన నివారిణి.

ది బర్న్స్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

ASP-B-B-12A

ఫెవికాల్®
గోడులలో వాసికెక్కిన పేరు



ఏ వస్తువైనా కానివ్వండి. ఫెవికాల్ దానికి ఉపయోగిస్తుంది. అతకటం మిక్కిలి శీఘ్రం. అతుకు శాశ్వతం. పని పరిశుభ్రం. అనేక విధాల ఉపయోగం. సరాసరిగా వాడుకోవచ్చు. ఇళ్లలో, ఆఫీసులలో, పరిశ్రమలలో విరివిగా వాడబడుతున్నది. అనేక వస్తువులను, అనేక చోట్ల, కలిపి ఉంచగల బంధం నిస్సంశయంగా ఫెవికాల్ ఒకటే.

ఫెవికాల్—
'అతుకులే సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం'

పంపిణీదారులు:
పరేఖ్ ఏజెన్సీస్,
పో.బా.నం. 11084, బొంబాయి-20
అహ్మదాబాదు, కలకత్తా,
ఢిల్లీ, మద్రాసు.

mcm/pdi/16 tel

MANUFACTURED BY: PIDILITE INDUSTRIES PRIVATE LIMITED, BOMBAY 20.

KALPANA
THEATRE DELUXE
23, 24, 25 తారీఖులు
ఉదయం 11.30 గంటలకు
పులిదడుగు
రంగయ్య, ఆర్. నాగేశ్వరరావు గిరిజ నటులు

అప్సర-లాలీదర్బార్
23 24 25 తారీఖులు
ఉదయం 11.30 గంటలకు
సువర్ణ సుందరి
డా॥ ఎ. నాగేశ్వరరావు గిరిజ రాజశ్రీ శోభన, బాలకృష్ణ రమణారెడ్డి రేలంగి

నేడే చూడండి
విజయలక్ష్మి పిక్చర్స్ వారి
ఫర్జ్ (ఈస్మన్ కలర్)

జితేంద్ర బబిత కాంచన, నజీర్.
సంగం-హైదరాబాద్
రోజూ 3 ఆటలు 3-00 6-15 9-30.
ఎస్టేట్-నయాపూల్
రోజూ 3 ఆటలు: 3-30, 6-30 9-30

నవ సంయుక్త వారం

బసంత్-హైదరాబాద్
2-30 6 00 9-30.
అంజలి-సికింద్రాబాద్
2-15. 6-15. 9-30.
దుర్గా కరంగల్ నటరాజ్ మహబూబ్‌నగర్

నేడే చూడండి నేడే చూడండి
శ్రీ జి. విలిమ్స్ సమర్పించు "అల్ బేలా" ఈస్మన్ కలర్
మనోజ్ కుమార్ ఎ.ఎస్. శశికపూర్ నాజ్ దినార్
జమరుద్ లిబర్టీ కమల్ ప్లాజా నోబుల్
3-30 6-30 9-30
కల్పనా
3-15 6-15 9-15
ఎవర్ షైన్ విలిం డిస్ట్రిబ్యూటర్స్ వారి

నేడే చూడండి నేడే చూడండి
కె ఆర్ విలిమ్స్ సమర్పించు "పతంగా" (ఈస్మన్ కలర్)
శశికపూర్, విమి, అజీత్, వాస్తి, లక్ష్మీఛాయ,
అశోక్ సైక్లైన్ ఆశా మినర్వా
రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
—రషీద్ మహతా అండ్ కో వారి వితరణ—

తెలంగాణా ఉద్యోగుల సమస్యల సత్వర పరిష్కార చర్యలు

మాజీ చీఫ్ ఇంజనీర్ బి. ఎస్. రెడ్డి ఆశాభావం

(ఆంధ్రభూమి విలేకరి)
హైదరాబాద్ నవంబర్ 22

ఇన్ని సంవత్సరాలు తెలంగాణా ఉద్యోగులపట్ల జరిగిన అన్యాయాలన్ని దిసీతుడిని పెట్టి తెలంగాణా ప్రజలలో విశ్వాసాన్ని పునరుజ్జీవింప చేయడానికి నూతన మంత్రి వర్గం సత్వర చర్యలు తీసుకొనగ దన్న ఆశాభావాన్ని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ బి. ఎస్. రెడ్డి వ్యక్తం చేశారు

హైదరాబాద్ లో ఇంజినీర్స్ అసోసియేషన్ 22వ వార్షిక మహాసభలకు పౌర రోత్సవం పాల్గొన్న పాత్రికేయులకు నిర్మాణంలో పాటించవలసిన పద్ధతులను గురించి వివరించాలని నూచించారు

నవ్య తరహా, నిన్న తంలో నీటిపారుదల పథకాల చీఫ్ ఇంజనీరు శ్రీ ఎన్. గోపాలస్వామి అధ్యక్షత వహిస్తూ తెలంగాణా ఇంజనీర్లు నర్మీను సమస్యలు ఒకటి రెండు పరిష్కారం అయినప్పటికీ, పరిష్కారం కావలసినవి ఇంకా అనేకం ఉన్నాయని చెప్పారు

ఉపన్యసించిన అధ్యక్షులు శ్రీ పి ఎస్ రామకృష్ణరావు స్వాగత ఉపన్యాసం చేశారు

వందన కార్యదర్శి శ్రీ కె. అనంతరెడ్డి వార్షిక నివేదిక సమర్పించారు. ఉపాధ్యక్షులు శ్రీ ఏ నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

Prabhat
23, 24, 25 తేదీలలో
ఉదయం 11-30 గం
నవరాత్రి
నాగేశ్వరరావు, సావిత్రి

బాలాజీ-ముషీరాబాద్
23 24, 25 తారీఖులు
ఉదయం 11.00 గం.
హరిశ్చంద్ర
డా॥ ఎన్ వి. రంగారావు లక్ష్మీరాజ్యం గుమ్మడి. రేలంగి.

సుదర్శన్
(ఎయిర్‌కూల్డ్) హైదరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-30 గంటలకు
కుటుంబ గౌరవం
ఎన్ టి రామారావు సావిత్రి, కన్నాంబ, పద్మనాభం రాజనాల
శ్రీలంక ప్రత్యేక తరగతి 50 పై

సుధ-పాలిబండ
23 24, 25 తారీఖులు
ఉదయం 11-30 ఆట
"వీర కంకణం"
డా॥ ఎన్ టి రామారావు కృష్ణకుమారి జగ్గయ్య కాంచన గుమ్మడి రేలంగి.
తదుపరి దేశద్రోహులు

భారత, శ్రీలంకలు ఉమ్మడి విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటు లాభదాయకం

కొలంబో చర్చలలో కె. ఎల్. రావు సూచన

మద్రాస్ నవంబర్ 22 (పి.టి.ఐ.)

భారత శ్రీలంక మధ్య విద్యుచ్ఛక్తి ఏర్పాటు చేసుకుంటే 100 నుండి 150 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని అవసరాల లో పరస్పరం సరఫరా చేసుకొనే అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రి డాక్టర్ కె ఎల్. రావు చెప్పారు.

శ్రీలంకలో మూడు రోజుల పాటు పర్యటించి నిన్న ఇక్కడికు తిరిగి వచ్చిన అనంతరం ఆయన పై విధంగా చెప్పారు

శ్రీలంక ప్రధాని సిరిమావోభండారనాయకే విద్యుచ్ఛక్తి మంత్రితో టెలిఫోన్ చర్చలు జరిపినప్పుడు నిన్న ఆయన పై సూచన చేశారు

మార్చి, ఏప్రిల్ మాసాలలో శ్రీలంకలో విద్యుచ్ఛక్తి కొరత ఉన్నప్పుడు భారత దేశ దక్షిణ రాష్ట్రాలలో అవసరాలకు మించి విద్యుచ్ఛక్తి ఉంటుందని కాబట్టి గ్రిడ్ కనెక్ట్ ఏర్పాటు అయితే ఆ కాలంలో శ్రీలంకకు సరఫరా చేయవచ్చునని ఆయన చెప్పారు అదేవిధంగా ఆగస్టు నెలలో భారతదేశంలో కొంత ఏర్పడినప్పుడు శ్రీలంక నుండి విద్యుచ్ఛక్తి సరఫరా చేసుకోవచ్చని కొలంబోలో ఆయన చెప్పారు

వేములవాడలో నిరుద్యోగులసంఘస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)
వేములవాడ, నవంబర్ 22

వేములవాడలో ఈనెల 17వ తేదీన నిరుద్యోగుల సమావేశం జిల్లాసంఘ అధ్యక్షులు శ్రీ కె రామచంద్ర అధ్యక్షతన జరిగింది.

దీనిపై కార్యవర్గంతో స్థానికశాఖ ఏర్పాటైనది

అధ్యక్షులు; శ్రీ పొనుగంటి రాజేంద్రప్రసాద్ ఉపాధ్యక్షులు శ్రీ కె. రమణరాజు, అర్జునెన్; శ్రీ జి విఠల్ సుధాకరరావు ప్రధాన కార్యదర్శి: శ్రీ యస్ పద్మనాభ, సహాయ కార్యదర్శి: శ్రీ కె ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఎ కైలాసం కె కమలాకరరావు పి వేణుగోపాల్, జి సుధాకర్ ఎదుల కొండయ్య, పి ప్రసాద్ ప్రభృతులు ఎన్నికైనారు

ఆరుట్లలో గ్రంథాలయ వారోత్సవం

ఆరుట్ల నవంబర్ 22

జాతీయ గ్రంథాలయ వారోత్సవ సందర్భంగా గత ఐదవరోజున ఆరుట్ల శాఖ గ్రంథాలయంలో పత్రికా అవిష్కరణం, పుస్తక ప్రదర్శనం జరిగాయి గ్రామీణ ప్రాంతమువలన కలగు ఉపయోగాలపై గూర్చి గ్రామ ప్రజలకు తెలియపరచడం జరిగినది. అదేరోజు రాత్రి కుమ్మరిమీదుల వీరపెండ్లి అను బుర్రకథలు "ప్రజలకు దెరువు" నాటకము గొల్లనర్సులు పొంగ సాధువులు మొదలైన కొన్ని విచిత్ర వేష ప్రదర్శనములు జరిగినవి

స్థానికులతో కలిసి పోవాలని గుజరాతీలకు గవర్నరు సలహా

(ఆంధ్రభూమి విలేకరి)
హైదరాబాద్ నవంబర్ 22

ఆంధ్రప్రదేశ్‌లో నివాసం ఏర్పరచుకొన్న ఎక్కువమంది గుజరాతీలు స్థానిక జనులతో కలసిమెలసిపోయి రాష్ట్ర అభివృద్ధి కృషిలో ప్రధానపాత్ర వహించాలని గవర్నర్ శ్రీ ఖండూభాయిదేశాయి సూచించారు

ఆంధ్రప్రదేశ్ గుజరాతీ సేవాసమాజం వజ్రోత్సవ పథమవార్షికోత్సవ సందర్భంగా సికింద్రాబాద్‌లోని గుజరాతీ సేవాసమాజ్ కార్యాలయంలో ఏర్పాటైన గణపతి ఉత్సవాల గవర్నరు ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రంలోవిద్యారంగంలోనూ సాంఘిక సంక్షేమరంగంలోనూ గుజరాతీలు శ్రద్ధ వహిస్తున్నందుకు గవర్నరు వారిని అభినందించారు

అఖిలభారత గుజరాతీసమాజ్ అధ్యక్షురాలు శ్రీమతి విద్యాబెన్ షా ముఖ్యఅతిథిగా పాల్గొంటూ వినిన గుజరాతీ సంఘాలు సమాజాన్ని మొట్టమొదటిసారిగా ఏర్పరచుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకమైనదని అన్నారు.

సమాజం అధ్యక్షులు శ్రీశ్రీ పాజ్‌లాల్ పి సి మ్యి అధ్యక్షత వహించారు రాష్ట్రంలోని గుజరాతీలు రాష్ట్రప్రజలతో కలిసిమెలిసిపోయారని, అభివర్ణించారు వారు గ్రంథాలయాలను, పాఠశాలలను కళాశాలలను వైద్యశాలలను నడుపుతున్నారని అన్నారు

వీధాన పరిషత్తులో గుజరాతీ ప్రతినిధిని కూడా ఒకరిని నామినేట్ చేయాలని ఆయన గవర్నరును కోరారు

మొదట ఆహ్వాన సమాజం అధ్యక్షుడు శ్రీ పేమ్‌జీత్ లాల్ స్వాగతం చెప్పారు కార్యదర్శి శ్రీ నవీన్ చంద్ర గోమాడియా కృతజ్ఞతలు తెలియ జేశారు

సాయంకాలం సికింద్రాబాద్‌లోని గుజరాతీ సేవాసమితి భవనంలో ప్రదర్శనకు ఉత్తర్ లిటిల్ పాట్స్ ప్రారంభోత్సవం జేశారు

కల్లుకంపౌండులో ఒకని మృతి

(ఆంధ్రభూమి విలేకరి)
జహీరాబాద్ నవంబర్ 22

జహీరాబాద్ కల్లుకంపౌండులో ఇద్దరు వ్యక్తులు తాగి కొట్టుకోగా ఒకడు మరణించాడు తోడన్ పోలీసులు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు జరుపుతున్నారు

కలరా తదితర వ్యాధుల వల్ల 7048 మంది శరణార్థుల మృతి

న్యూఢిల్లీ, నవంబర్ 22 (పి.టి.ఐ.)

కలరా, గాస్ట్రో-ఎంటరైటిస్ నిమోనియా బ్రాంకైటిస్ మున్నగు వ్యాధులవల్ల ఈ నెల 14వ తేదీ వరకు 7048మంది శరణార్థులు మృత్యువాత పడినట్లు లోక్‌సభకు అందిన సమాచారంవల్ల తెలిసినది

అస్సాం, మేఘాలయ, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్‌లలోని శిబిరాలలో ఈ బాధితులు నివసిస్తున్నారు పశ్చిమ బెంగాల్‌లో కలరా, గాస్ట్రో-ఎంటరైటిస్‌లవల్ల మృతిచెందారు

300 కొబ్బరిమొక్కలు ఉచిత పంపిణీ

వేములవాడ నవంబర్ 22

వేములవాడ సహకార సంఘం సభ్యులకు 800 కొబ్బరిమొక్కలను ఉచితంగా పంపిణీ చేసినట్లు బాకు అక్కిద్ది అధికారి శ్రీ త్రిలోచన్ తెలిపారు

వ్యావసాయిక బావుల మరమ్మతుల ఆర్థిక సహాయానికై విజ్ఞప్తి

రాజేంద్రనగర్ నవంబర్ 22

రాజేంద్రనగర్ సమితిలోని అనంతరెడ్డిగూడెం, గొల్లపల్లి, కొత్తగూడెం గ్రామంలో కరువునివారణ కార్యక్రమం క్రింద నిర్వహిస్తున్న రోడ్ నిర్మాణ కార్యక్రమాలను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ టి లక్ష్మారెడ్డి ఆదివారం సందర్శించారు

ఈ సందర్భంగా అనంతరెడ్డిగూడెం గ్రామస్థులు కలెక్టరును కలుసుకొని తమ గ్రామంలోని వ్యావసాయిక బావులలో ఉరుగుతున్న పేటను తొలగించే కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందజేయవలసిందిగా కోరారు. దీనికి కలెక్టర్ శ్రీ టి లక్ష్మారెడ్డి జాతీయ అభివృద్ధి పథకాన్ని వెంటనే అమలుపరచి రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని అని మంజూరు కాగానే రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు

ఖర్చుల 50వేల వ్యయంతో నిర్మిస్తున్న వనపాడు మిదుల్లానగర్ గ్రామంలోని రోడ్డు నిర్మాణాన్నికూడా ఆయన పర్యవేక్షించారు.

రుణాల మంజూరీలో ఇకనుండి సన్నకారు రైతులకే ప్రాధాన్యం

లోక్‌సభలో వ్యవసాయమంత్రి షిండే ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 22 [పి. టి. ఐ]

త్రక్కిన ప్రజాకోటి కాలానికి రుణాల అందుబాటు అవసరాలకూలాగా లేదా ఉంటుంది కాబట్టి చిన్న రైతులకు, మధ్య తరగతి రైతులకు మాత్రమే రుణాల మంజూరీలో ప్రాధాన్యముంటుంది

వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ పి షిండే లోక్‌సభలో ఈమాట చెప్పారు నాలుగవ ప్రణాళిక ఆఖరుకు స్వల్పకాలిక రుణం అందుబాటు 2000 కోట్లు ఉండగలదని గ్రామీణపరపతి సమీక్షా సంఘం అంచనావేసింది ఇందులో 700 కోట్లదాకా సహకార సంస్థలు సమకూర్చవచ్చు మరో 400 కోట్లు ఇతర సంస్థలు సమకూర్చుతాయి అయినా అవసరాలు పూర్తికావు కాబట్టి సన్నకారు రైతాంగం పట్టుకు మాత్రమే రుణాలమంజూరు పరిమితంచేయవలసి వస్తుందని ఆయన చెప్పారు

పేద రైతులు, సంపన్న వర్గాలవారు తమపెట్టుబడి అవసరాలు తామే సమకూర్చుకోవలసి ఉంటుంది.

సన్నకారు రైతులనుండి రావలసిన బకాయిలు 100కోట్లని ఆయన శ్రీ సి. పాటిల్ గ్రాహికి చెప్పారు బకాయిలన్నా అనావృష్టివల్లగాని ఇతర కారణాలవల్లగాని దుర్భిక్ష పరిస్థితులకు గురైన ప్రాంతాల రైతులకు రుణాలు లభించగలవని ఆయన చెప్పారు చిన్న రైతులు రెండువూటలా తినసమే కష్టంగా ఉంది కాబట్టి రుణాలు తిరిగి చెల్లించడం వారికి ఇబ్బందిగా ఉందని వ్యవసాయ మంత్రి అన్నారు

సెవన్‌స్టార్స్ సిండికేట్ పక్షాన సాంస్కృతిక స్కాలర్ షిప్పులు

హైదరాబాద్ నవంబర్ 22

నృత్య నాటక, సంగీత సాహిత్య చిత్రకళలవంటి లలితకళలలో ప్రావీణ్యం ఉన్న కళాశాలల విద్యార్థులకు 1971-72 విద్యాన పత్సరంలో స్కాలర్ షిప్పులు ఇవ్వాలని సెవన్‌స్టార్ సిండికేట్ నిర్ణయించినది.

తెలంగాణా ప్రాంతంలోని కళాశాలల విద్యార్థులకు మాత్రమే వీటిని పరిమితం చేశారు. జూనియర్ కళాశాలకు ఇవి వర్తించవు స్కాలర్ షిప్పుల మంజూరీలో ఎలాంటి రిజర్వేషన్లులేవు ఫైనఆర్ట్స్ కళాశాల విద్యార్థుల దరఖాస్తులను విడిగా పరిశీలిస్తారు. దరఖాస్తులు నవంబరు 30 లోగా సిండికేట్ కార్యదర్శికిఅందాలి.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు
మెసర్స్ కె జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ
22-11-71

తలకొన్నలు	112-00	116-00
పప్పు	90-00	95-00
పప్పు	75-00	82-00
పసుపు	110-00	140-00
కందులు	125-00	130-00
ఎర్రకందులుదిన్న	115-00	120-00
పెసలు	130-00	140-00
మినుములు	160-00	170-00
శనగలు	95-00	110-00
ఉలవలు	100-00	110-00
బఠాణీ	110-00	130-00
నల్లబఠాణీ	80-00	110-00
తెల్లబఠాణీ	70-00	80-00
మక్కజొన్నలు	60-00	68-00
మిరప	150-00	220-00
దంతపండు	90-00	160-00
ఎర్రగడ్డ	60-00	135-00
ఉల్లిగడ్డ	36-00	48-00
గోధుమలు	110-00	120-00
జీలకర్ర	114-00	116-00
నువ్వులు	190-00	255-00
ఉలవ పలుకుల		
పెద్దవి	218-00	—
ఆముదాలు	131-00	132-00
పెద్ద కందిపప్పు	175-00	198-00
చిన్న కందిపప్పు	176-00	178-00
మినప పప్పు	246-00	248-00
పెసర పప్పు	180-00	186-00
శనగ పప్పు	125-00	126-00
శెనగపప్పు	180-00	195-00
ధనియాలు	190-00	225-00
ఇలాచీకాయ	150-00	165-00



పచ్చ పచ్చని పైరులతో విందిన పొలాలమంచి అధికవచ్చే విందైన పెంచైన పరిపంటలు, అంతా మీదే! ఎందువల్ల? సుఫల మరియు యూరియా మీరు వాడకారుగనక! మాతృమూర్తి మాగాణిని మరింత ఫలవంతం చేసే మహోద్భుతమైన ఎరువుల సాధన ద్వయమిది.

తరిపంట సత్రజని, భాస్వరం, పొటాష్‌లను దాలావరకు వినియోగించుకుంటుంది. కనీసం అంతమేరకు నేలను తిరిగి సారవంతం చేయాలి. 'సుఫల'-'యూరియా' ద్వయం తగినంతగా నేలను సారవంతం చేస్తుంది. మీ పరిపొలాలు మరింత విందుగా ఫలిస్తాయి. పంటకు రెట్టింపు దిగుబడి ప్రతిఒక్కరికీ అధికాహారం, మీకు అధికలాభం, మీ కుటుంబ సభ్యులందరికీ సంతోషాతిశయంతో రిరుసవ్వల చిందులాట.



సుఫలా

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి. [ట్రాంబే యూనిట్]
(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ) 5-10-173, పరేడ్ గ్రౌండ్ రోడ్, హైదరాబాద్-ఎ.పి.

కుటుంబ సంక్షేమ ప్రణాళిక

మీ పిల్లల విద్య, వివాహం, నూతన గృహం: సాంప్రదాయ వేడుకలు మొదలగువాటికి మీరు క్రమంగా నిల్వచేయటం ప్రారంభించారా? మీ అనేక కుటుంబ సంక్షేమ ప్రణాళికలకు నిల్వ చేయుటకు అలహాబాద్ బ్యాంక్ వారు అనేక ఆకర్షణీయ పథకాల ఆఫర్ చేయగలరు: సేవింగ్స్ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ రికరింగ్ డిపాజిట్

వివరాలకు సమీపమున వున్న మా బ్రాంచిలో సంప్రదించండి

అలహాబాద్ బ్యాంక్
హెడ్ఆఫీసు: 14 ఇండియా ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా-1

ఎనీమియా చికిత్సలో నూతన పథకం

హైదరాబాద్ నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

పేర్కొన్న ఆహారపదార్థాల ద్వారా "ఇనుము" ఎక్కువగా శరీరంలో శోషణమై ఉన్నదో పరీక్షించి విధానాన్ని నగరంలోని పిల్లలపై ప్రయోగించి చూపించింది.

శరీరంలో ఎంత "ఇనుము" ఉన్నదో నిరయించటానికి ఆ "ఇనుము"కు రెండు ఐసోటోపులను కలిపి కణాల సాంద్రతను పరీక్షిస్తారు.

ఈ విధానంద్వారా ఆకర్షక పోషకాహార నిపుణులు తమ నలహా కోరిన ఏదో పిల్లకు ఇక్కడ ఎంత "ఇనుము" శరీరంలో శోషణమై యున్నదో నిర్ణయించి, దీనికు పిల్చవుతుంది.

రక్తహీనతవల్ల కలిగే బలహీనతకు కారణం శరీరంలో "ఇనుము" అవసరమైన స్థాయిలో లేకపోవటమే అని నిర్ధారణ అయింది. ఆర్థికాభివృద్ధి చెందుతున్న దేశాలలోనూ మన దేశంలో పిల్లల అనారోగ్య సమస్యలో ఆత్యధికభాగం ఈ రక్తహీనతకు సంబంధించినవే.

గర్భిణీ స్త్రీలలో ఈ అనారోగ్య సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. న్యూట్రిషన్ నిపుణులు కన్న చిన్న వయస్సులో ఉన్న పిల్లలకు కూడా ఈ రక్తహీనత సమస్యయే ప్రధానమైన అనారోగ్యంగా ఉంటుంది.

ఉక్కు భారతదేశంలోనే పరిశోధన చేస్తున్న రమణ రావు వేలాది గర్భిణీ స్త్రీలు రక్తహీనత కారణంగా మరణిస్తున్నారని తెలియచేస్తోంది.

గర్భిణీ స్త్రీలలో దాదాపు 94 శాతం "ఇనుము" లోపం వల్లనే అనారోగ్యానికి గురియౌతున్నారని తెలిస్తోంది.

పోషకాహార లోపమేకాక మలేరియా ప్రభావంతో నలి పురుగుల పెరుగుదల, ఒక కాన్పునకూ మరో కాన్పునకూ మధ్య వ్యవధి మరీ తక్కువకావటం, బాలకాలం పాలు పిల్లలకు తల్లి పాలే అగి పోవటంవల్ల కూడా స్త్రీలలో రక్తహీనతకు కారణాలవుతున్నాయని పోషకాహార నిపుణులు భావిస్తున్నారు.

గర్భిణీగాయున్న కాలంలో ఫోలిక్ ఆసిడ్ (విటమిన్ "బి") లోపించటం వల్ల కూడా రక్తహీనత ఏర్పడుతున్నదని పరిశోధన వల్ల తెలియవచ్చింది.

ప్రసూతికి ముందు వందరోజుల కాలంలో అనగా గర్భవతియైన 7వ నెలనుండి గర్భిణీ స్త్రీ శరీరంలో ఎంత "ఇనుము" ఉన్నదో తూనూత్న విధానద్వారా తెలుసుకొని, ఆ అవసరమైన "ఇనుము"ను ఆహార పదార్థాలద్వారా శరీరానికి అందజేయవచ్చునని పోషకాహార నిపుణులు సూచించారు.

మామూలుగా ఆరోగ్యంగా ఉన్న గర్భిణీ స్త్రీలకు సైతం 7వ నెల నుండి ప్రతిరోజూ 60 మిల్లిగ్రాముల "ఇనుము"ను తీసుకోవలసి వస్తుంది. ఫోలిక్ ఆసిడ్ (విటమిన్ "బి")ని శరీరంలో నిలీనమయేటు, ఆహారపదార్థాల ద్వారా అందజేయవలసి ఉంటుందని వారు చెప్పారు.

గర్భిణీగా ఉన్న కాలంలో స్త్రీ తన సహజమైన బరువుకంటె అదనంగా 10 కిలోలు బరువు పెరుగవలసిన అవసరం ఉన్నదనీ అలా పెరిగినప్పుడు మాత్రమే పుట్టే బిడ్డలు దృఢంగా తగు ప్రమాణంలో ఉండగలుగుతారనీ పోషకాహార నిపుణులు తెలియజేశారు.

ప్రసూతి అనంతరం స్త్రీ పాలు, కోడిగ్రుడ్డు వేలు ఇత్యాది ఆహార వస్తువుల ద్వారా విటమిన్ "ఎ"ని ఎక్కువగా శరీరంలో నిలీనమయేట్టు జాగ్రత్త పరిచినట్లయితే ఉండుందనీ ఆ దుష్ఫల్ప ప్రసూతి అన్న తరం వారు లోప్పాయిన ప్రమాణమిడి పండ్లు తిని మిటమిన్ "ఎ"ని వృద్ధి చేసుకొనవచ్చునని వారు తెలియజేశారు ఈ కాలంలో వారు బియ్యము, గోధుమ అన్నాన్ని బదులుగా రాగి అన్నంతినటం మంచిదనీ దాని ద్వారా శరీరంలో మలకుపుని కలిగించే (నున్నము)"కాల్షియము"నువృద్ధి చేసుకునేవీలుఅవుతుందనీవారన్నారు అలాగే వారికి పదార్థకంటె బలవర్ధకంగా శరీరంలో రక్తంలోని ఎర్రకణాలువృద్ధి చెందుతాయనీ మామూలు బియ్యపు అన్నంకంటె ఉప్పుడు బియ్యపు అన్నంలో ఉండే లాభం కలుగుతుందనీ వారు తెలియజేశారు.

ప్రసూతి అనంతరం శిశువు శరీరంలో అదనపు నెలలవరకూ నిల్వయే "ఇనుము"తల్లి పాలద్వారా అందించవలసి ఉందని అందువల్ల గర్భిణీస్త్రీలు ప్రతిరోజూ తోటకూరవంటి ఆకుకూరలు ప్రతిరోజూ తప్పని సరిగా తినాలని వారు సూచించారు. అంతేకాక ఆకుకూరలలో "కారొటిన్" అత్యధికంగా ఉంటుందనీ, అది విటమిన్ "ఎ"గామార్చుటకు వరకూ ఉంటుంది. తూర్పుబంగాల్ వైద్య శిక్షణ శిక్షణార్థులు "బలాన్ని" కలిగించే ఆహారపదార్థాలు తినకపోతే అవి ఏమవుతుందనీ వారు తెలియజేశారు.

రెండవపంటకై పరి నారు వేయవద్దని కలెక్టర్ ఉత్తర్వు

కడప, నవంబర్ 22 (పి.టి.ఐ)

కడప జిల్లాలో కాలువ ఆయకట్టు రైతులు రెండవ పంటకు పరిశోధనలు వేయవద్దనీ రెండవ పంటకు సాగునీరు కాలువ ద్వారా సరఫరా చేయటం విషయంలో పరిస్థితి ఇంకా ఏమీ నిర్ణయం తీసుకోలేదనీ కడప కలెక్టర్ శ్రీ ఎస్. వి. గిరి పత్రికా ప్రకటనద్వారా తెలియచేశారు.

భూమి తనఖా బాంకులలో అప్పుల బట్వాడా నిలుపుదల

రాయచోటి నవంబర్ 22

ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు డైరెక్టరు శ్రీ టి. చంద్రశేఖరుడ్డి కలా తెలుపుతున్నారు:

ఈ సంవత్సరం భూమి బ్యాంక్ గ్రామీణ డైరెక్టరేట్ వారు అందజేయగల్గిన పరిస్థితులు పరిశీలించి పల్లెటూరి తనఖా బ్యాంకులు రెండు భాగాలనుండి ఎటువంటి అప్పులు రైతులకు ఇవ్వరాదని ప్రభుత్వం వారు డైరెక్టరేట్ వారి ఆదేశాలు జారీ చేసిన స్పష్టమైన సర్క్యులర్లు అందటంలో వెనుకటి పీలుకాని కారణాలవల్ల రైతు సహకార సంఘాలకు అయినది. ప్రతి బ్యాంకులు పాత బాకీలు అయిలీ ఉండినవి. ఎలక్ట్రిక్ మోటార్లు, దేనికీ కూడా అప్పులివ్వడానికి వీలులేకుండా పోయినది. ఈ పరిస్థితి మీద చూసే ప్రాథమిక బ్యాంకులను మూసివేయడం మంచిది అవసరమైతే రిజర్వు బ్యాంకుదాని కలిగి చే అభివృద్ధి సిరోధక డెరెక్టరేట్‌ను రద్దు చేయడం మంచిదనుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసి ముందు జోక్యం చేసుకోవడం బాలాజీలకు ప్రధానంగా తనఖాను మార్చుకొనడం అవసరమని సహకార వ్యవసాయ వృత్తిలో దెబ్బ రైతులపైకి నిరుత్సాహపరులవుతారు బ్యాంకు కార్యదర్శి విచారించుకొనలేక విముఖత పొందుతారు.

అన్నిపట్టణాలలోని సిటీబస్ రూట్ల జాతీయానికై విజ్ఞప్తి

మచిలీపట్నం నవంబర్ 22 (పి.టి.ఐ)

జిల్లాలో ఇంకా బస్సు రూటును జాతీయం చేసేముందు అన్ని పట్టణాలలోని సిటీబస్సు రూట్లను జాతీయం చేయాలని సిటీబస్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

గత శనివారం జరిగిన సిటీబస్ కార్మికుల యూనియన్ వార్షిక సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం చిట్టచివరి సమాచారం అయ్యేవరకు ఉద్యోగులు కుటుంబాలను రక్షించాలని యూనియన్ పరిశీలనలో తీర్మానం ఆమోదించింది.

గత శనివారంనాడు సికింద్రాబాద్‌లో రైల్వే మైలాపు డివిజనుమధ్య రైల్వే మహిళాసంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీమతి రాణీ లీ ప్రారంభోత్సవం చేసిన దృశ్యం.

మాటలాడే ఎలుగుబంటి

మాస్కో నవంబర్ 22

సోవియట్ యూనియన్ గోపాలకుడు అనే సోవియట్ ఎలుగుబంటి 17 సంవత్సరాలు ఉన్నా అది చివరకు ఏవో పలికినట్లు తిరిగి వచ్చింది. అనేక టెలివిజన్ చిత్రాలలో నటించింది.

గోపాలకుడు సర్కస్‌లో ఎన్నో పేరు పొందిన అనేక సర్కస్‌ని దాన్నిరు. ఏమైనా అనేక సర్కస్‌సీటు లేనుంది. నూట్రిషన్ నుండి మాటాడుతూ వారు అన్నారు. కాలరీలు ఎలాగా పారదాన్ను నిలుపగలదు. ఇవాన్ నగర వీధులలో అది మాటాడు నకిలను 20 లో పిల్లల దూరం నడిపింది. అంతేకాక నిలుచుని ఎక్కడా తల మీదపడేలు ఎడ్డిండ్ సేన్ డ్ దెరకుచేసిన "బాగా బంటి" అనే చలనచిత్రంలో నటించినప్పుడు అది ఫెచి భావిస్తు అందు మాటాడింది.

దానికి గర్జిడు యిచ్చిన ఆయనపేరు ఇవాన్ కుర్జిమోవిచ్.

భూసారములు వ్యతిరేకత

సోషలిస్ట్ చర్య ప్రతిఘటనకు సంఘటనగా ఏర్పడినట్లు ధారియా విమర్శ

పూనా నవంబర్ 22 (యు.ఎన్.ఐ)

భూసంస్కరణలు, గరిష్ఠ పరిమితిని తగ్గించాలనే సహకార్యాన్ని ప్రతిపక్ష పరిపాలనను బలపరుస్తున్న అధికార కాంగ్రెస్‌లోని పరాజితులు, సోషలిస్టులతో ఎటో ఒటో తేల్చకోనే సమితి కార్యాలయాలోని సమస్యలు భూస్వాములు ఒక సంఘటనగా ఏర్పడ్డారని కేంద్రమంత్రి సహాయమంత్రి మోహన్‌ధారియా తెలిపారు.

ఉభయసభలకూ ఎన్నిక ఈవరకే ప్రారంభమైనదనీ, భూస్వాముల సమస్యలను ఏమ్యూలేయడానికి కాంగ్రెస్ సోషలిస్టు ఫోరమ్‌సభ్యులు కృతనిశ్చయులై ఉన్నారనీ అయన చెప్పారు.

సమస్య ఇక్కడ అప్పుడప్పుడు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ అయనకైవిధంగా చెప్పారు.

భూకమతాల గరిష్ఠ పరిమితిని తగ్గించే సంకల్పాన్ని అమలు పరచడానికి పూనుకుంటే మహారాష్ట్ర గ్రామీణ ప్రాంతాలలో అధికార కాంగ్రెస్‌ను తుడిచి పెట్టగలదని సమస్యలను భూస్వాములు అర్థిపేటమ్ ఇవ్వడంతో శ్రీ ధారియా ఈ వాటన లేదు. కాలపరిధి భూముల యజమానులైన ఏడు లక్షలకు చెందిన సమారు పదిహేనుమంది భూస్వాములు గతశుక్రవారం ఛాదు సుదాబ్ నగరలో సమావేశమై ఆ అర్థిమేటమ్ ఇచ్చారు.

సోషలిస్ట్ సిద్ధాంతంలో విశ్వాసం లేని వారు పార్టీనుండి నిష్క్రమిస్తే పార్టీమరి తక్కువవగలదని, వారు ఆ చర్యగైకొనాలనే హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాననీ శ్రీ ధారియా అన్నారు.

పట్టణ ప్రాంతాలలోని అన్నులపైన గ్రామీణ ప్రాంతాలలోని భూకమతాలపైన ఒకేసారి గరిష్ఠ పరిమితి తీసుకురాలేని పరిస్థితి ఏర్పడినదనీ, కాంగ్రెస్ ఈ విషయంలో విచక్షణ చూపుతున్నారనే లోపణకు ఆధారమేలేదని అయన అన్నారు.

పట్టణ ప్రాంతాల ఎజెంటూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకూ మధ్య వీధికలు ఏర్పడే అవకాశమేమి ఎత్తుగడకు కేవలం సమయానికి మాత్రమే భూస్వాములు తలవడుతున్నారని అయన విమర్శించారు.

ఎక్కువ సంఖ్యలో వ్యవసాయం ఇరిగేషన్ సౌకర్యాలు కల 18 ఎకరాలతరి భూమినికాని, 54 ఎకరాల మేర మెట్ట భూమినికాని ఉంచుకోవచ్చని, కాబట్టి ఆ చర్యవల్ల రైతు నాశనమవుతాడనే వాదనకు అర్థంలేదని అయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో కేవలం ఒక గ్రామం మేర మాత్రమే కలిగి సమస్యలైన భూస్వాములకు అసలు పేద రైతు ఉరవున వకాలా పుచ్చుకొని వాదించే హక్కే లేదనీ, దాన్నిబట్టి నుండి బయటపడకుండా ఉండేట్టు ఆ భూస్వాములే తమ కియుకులన్నిటినీ ఉపయోగించారని శ్రీ ధారియా విమర్శించారు.

ఆ గరిష్ఠ పరిమితిని తగ్గిస్తే ఇక ఏ మంత్రీ గ్రామీణ ప్రాంతాలలో పర్యటించలేడనీ, భూస్వాముల కొదరిపును ప్రసాదించనూ, పార్టీ కార్యక్రమాన్ని ప్రచారంచేసే సమిత్తం త్యాగాలే తానే గ్రామీణ ప్రాంతాలలో పర్యటించగలనని అయన ప్రకటించారు.

ఎవరైనా అల్లరి చేయడానికి తలపడితే సోషలిస్ట్ ఫోరమ్‌కు చెందిన యువకులేవారి సంగతి చూసారని అయన అన్నారు.

అధికారాన్ని ఉపయోగించుకొని తాను కాని తనదగిన బంధువులకాని సంబంధించి దీనికి ఎలాంటి ఆధారాలేదనీ అవిధంగా పదిన ఆరోపణ నిరాధారమైనదనీ శ్రీ ధారియా అన్నారు.

ఆ గరిష్ఠ పరిమితి తగ్గింపు ప్రతిపాదనను మహారాష్ట్ర ప్రభుత్వం ముందుగానే వ్యతిరేకించినట్టు శ్రీ ధారియా ఆర్థికం వ్యక్తం చేసినట్టు విలేకరి వాన్నారు.

సాంస్కృతిక ప్రతినిధి వర్గాలలో పార్లమెంటు సభ్యులకు స్థానం

లోక్‌సభలో రామ్‌సహాయ్ పాండే విజ్ఞప్తి

న్యూఢిల్లీ నవంబర్ 22 (పి.టి.ఐ.)

అనేక సందర్భాలలో విదేశాలకు పంపే సాంస్కృతిక ప్రతినిధివర్గాలలో తమ కూడా పార్లమెంటులో సభ్యులకు పాల్గొనే తగిన ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కోరారు. గతమూడు సంవత్సరాలలో విదేశాలకు పంపిన కళాకారుల ప్రతినిధివర్గాల సభ్యులను గురించిన సమాచారాన్ని సభవారికి అందజేసిన సందర్భంలో వారు పైవిధంగా అన్నారు.

తాను తరచుగా బాగా వాయిదా పడినప్పుడు తన సహచరుడు కిషన్ పాండేగారి అధికారాలు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామ్ సహాయ్ పాండే అన్నారు.

"మీ శక్తి సామర్థ్యాలను పరీక్షించి పెద్దపీట సిపార్సు లేఖగల" స్పీకర్ అన్నప్పుడు సభ్యులు గొలుసనవ్వారు.

రెడ్డి హాస్టల్ స్వర్ణోత్సవాలు

(ఆంధ్రభూమి వార్త)

హైదరాబాద్ నవంబర్ 22

రెడ్డి హాస్టల్ స్వర్ణోత్సవాలు రాజధానిలో పదకొండుమంది కార్యనిర్వాహక వర్గంలో ఇరువురు మర్చి మంగళవారం జరుగుతాయి.

హాస్టల్‌లో ఇప్పటికు ఉన్న బోర్డు ఎరూ స్వర్ణోత్సవాలు సమర్థవంతంగా జరుపుకునే పద్ధతులను అనుసరించాలని కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి ఎస్. నారాయణరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉస్మానియా పరీక్షలు

హైదరాబాద్ నవంబర్ 22

ఉస్మానియా యూనివర్సిటీ బి.ఎ. బి.ఎస్.సి. బి.కామ్ పరీక్షలు యిచ్చిన వార్షిక పరీక్షలు నవంబర్ 29వ తేదీ నుండి ఎం.ఎ. బి.యస్.సి. బి.కామ్ పార్టు I పరీక్షలు డిసెంబర్ 20 నుండి జరుగుతాయి.

ఇదేకాక 1972 మార్చిలో బి.ఎ. బి.యస్.సి. బి.కామ్ పార్టు II అప్లికేషన్లు [illegible]

ఇంటర్‌లో పార్టు II ఇంటర్వెలని [illegible] సమీపించి యున్నవారు ఫీజు చెల్లించవలసి ఉంటుంది. కాని వారు డిసెంబర్ 10వ తేదీకి ముందుగానే అయా కళాశాలలు సంబంధిత పరీక్షల కార్యదర్శులకు తమ పార్టీ ఎటికు పంపవలసి ఉంటుంది.

కామన్ ఫెడరేషన్ ఆఫ్ బ్రిటిష్ ఇండస్ట్రీ
ఓవర్సీస్ స్కాలర్ షిప్స్-72

కామన్ వెల్త్ దేశాలలో ప్రాక్టికల్ ట్రెయినింగుకు లండన్‌లోని కామన్ ఫెడరేషన్ ఆఫ్ బ్రిటిష్ ఇండస్ట్రీ వారు ఓవర్సీస్ స్కాలర్ షిప్పులు సమర్పించుటకు వారు ఆహ్వానించుచున్నారు, సిక్కింపై నివాసులనుండి దరఖాస్తులు కోరుచున్నారు.

కనీస కాలపరిమితి: నాలుగు నుండి పన్నెండు నెలలవరకు పరిమితి కలిగి ఈ స్కాలర్ షిప్పులకు సంబంధించినట్లయితే 1110 పౌండ్ల వరకు ఆదాయమున్నవారు అర్హులు.

కనీస అర్హతలు: 1. ఇంజనీరింగులో డిప్లమా లేక దానితో సమానమైన పోస్టు గ్రాడ్యుయేట్ లేక ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ లేక ఇతర శాస్త్రాలలో పట్టభద్రులు. 2. ఇప్పటికే ఉద్యోగం చేయుచున్నవారు. మామూలే దరఖాస్తులను పంపవలసిన తేదీ: 1-12-71 నాటికి 25వ నెంబరు గల మీటరు ఎండ్ పేపరుపై పంపవలసి ఉంటుంది. తదుపరి వివరాలకు 20-11-71 లోగా వ్రాయండి.

దరఖాస్తులు తీసుకోవలసిన ఆఖరు తేదీ: 10-12-71.

కనీస దరఖాస్తులకు ఇవ్వవలసిన సమాచారం అందకుండా నుండి వచ్చినవి, వాటి సెమీ 22 నెం. పి. సెమీ 22 నెం. పి. సెమీ కవరు 1 నెం. పి. సెమీ కవరులోపల పంపబడిన "కామన్ వెల్త్ ఫెడరేషన్ ఆఫ్ బ్రిటిష్ ఇండస్ట్రీ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ 1972" గల దరఖాస్తు అని తాను విన్నవి, లండన్ కు పంపేటప్పుడు రూమ్ నెం. 517 బి.బి.డి. శాస్త్రిభవన్, న్యూఢిల్లీ కి రూమ్‌కు పంపాలి.

(davp: 71/370)

బంగ్లాదేశ్‌లో తేయాకు ఉత్పత్తి నాలుగోవంతు తగ్గిపోయే సూచన

మౌలనిఖజార్. (తూర్పు బెంగాల్) నవంబర్ 22 (ఎపి)

తేయాకు తోటలపై బంగ్లాదేశ్ గెరిల్లాలు నిరంతరం దాడులు జరపటం కొనసాగిస్తూ ఉండడం వల్ల తూర్పు బెంగాల్‌లో ఈ సంవత్సరం తేయాకు ఉత్పత్తి బాగా పడిపోగలదని పార్లమెంటరీ వర్గాలవారు చెప్పారు.

గత సంవత్సరం 8 కోట్ల 18 లక్షల కిలోల తేయాకు ఉత్పత్తి కాగా ఈ సంవత్సరం 61 లక్షల కిలోలే ఉత్పత్తి కాగలదని వారు చెప్పారు.

ఏటా సంవత్సరం ఇరవై రెండున్నర కోట్ల రూపాయల విలువకల తేయాకును ఎగుమతి చేసే ఆ ప్రాంతంలో ఇప్పుడు బంగ్లాదేశ్ విమోచనోద్యమం వల్ల ఉత్పత్తి బాగా దెబ్బతిన్నది.

స్కాట్లండ్‌కు చెందిన లంకాన్ బదర్స్ యాజమాన్యానికల తోటలో గత సంవత్సరం అక్టోబరు నుండి 77 లక్షల కిలోల తేయాకు ఉత్పత్తికాగా, ఈ సంవత్సరం 32 లక్షల కిలోలు మాత్రమే ఉత్పత్తి అయినది.

దానితో పాకిస్తాన్‌లో తేయాకు ధర రెట్టింపు పెరిగిపోయినది. తూర్పు బెంగాల్ మొత్తం మీద పరిస్థితి చెప్పుకొనే వస్తువు పాకిస్తాన్ ప్రధానంగా తేయాకు కొరతకు గురియైనది. వంజాబీలకు ప్రధానంగా దాదాపు పరిగణించటం "టీ" తాగేఅలవాటు ఇందిర లో ఈ పరిస్థితిని సరిచేయడానికి పాక్ ప్రభుత్వం చర్యలు గైకొనుచున్నప్పటికీ.

వస్తువు పాకిస్తాన్ వారికు తేయాకు సరఫరా చేసే నిమిత్తం ఇక అదనంగా 2 కోట్ల 50 లక్షల డాలర్ల మేర పరిమాణం అదనంగా హెచ్చించవలసివస్తుందని భావిస్తున్నారు. సింహళం నుండి 45 లక్షలను అదనపు వడ్డీతో వికారం దైనా నుండి 94 లక్షల కిలోల తేయాకు దిగుమతిచేసుకొనడానికి పాకిస్తాన్ ప్రయత్నం ఏర్పాటు చేసినది.

1969వ సంవత్సరంలో కరాచీకి పంపిన తేయాకు విలువ 25 కోట్ల 70 లక్షల రూపాయలు. తూర్పుబంగాల్ నుండి ఎగుమతియే సంకటలో తేయాకు ప్రధానమైనది.

ఆ తేయాకు తోటలు ప్రధానంగా అస్సామ్ తిప్పుర సరిహద్దులలో ఉన్నాయి. సిల్హెట్ ప్రాంతంలోని 147 తోటలలోకల రెండు లక్షలమంది కార్మికులలో అత్యధికులు సంఖ్యాకులు రహస్యంగా ఉండడమేకాక భారతదేశానికి వెళ్లిపోవడం జరిగినది.

సిల్హెట్-ఢాకామార్గం ద్వారానే ప్రధానంగా ఇటగాంగ్‌కు తేయాకు రవాణాఅవుతుంది. అమూర్గంలోనివంతెనను గెరిల్లాలు పేల్చివేసారు. దాల్, జేమ్స్‌బాయ్ అనే తోటకు చెందిన తేయాకుతోటల యజమానులను గత జూన్‌లో బలవంతంగా ఎక్కడికో తీసుకువెళ్ళారు. వారిని చంపివేసి ఉండవచ్చునని వదంతులు వినవస్తున్నాయి.

బంగ్లాదేశ్ విమోచనసేన అధిపతియైన ఉస్మానీ స్వాధీనంలోని ప్రాంతం కావడంవల్లనే సిల్హెట్ ప్రాంతంలోని తోటల ప్రధానంగా గెరిల్లాల దాడులకు గురియై ఉంటాయని భావిస్తున్నారు.

తేయాకుతోటల కార్మికులలో సమారు 20 శాతం మంది తిరిగి పనిలో పనిచేయడం పట్ల పాకిస్తాన్ కు చెందినవారిలో పలువురు దాడులలో పరిణమించడమేకాక ఆ ప్రాంతం నుండి పారిపోవడము జరిగింది. భారతదేశంలోని దక్షిణ రాష్ట్రాల నుండి సమారు ఒక శతబ్దంక్రితం ఇక్కడికు తీసుకువచ్చిన హిందువులే ప్రధానంగా ఆ తోటలలో కార్మికులుగా ఉన్నారు. మనిషి మనిషిగా ఒకటికువచ్చి పనిచేసే అవకాశం లేనందున తేయాకు ఉత్పత్తిలో మనిషికు సంబంధించిన దాదాపు 60 శాతం తేయాకు ఉత్పత్తిఅయే తోటలు బిటన్‌కు చెందిన వారి ఆధీనంలోనే ఉన్నాయి. మిగతావి పాకిస్తానీయుల ఆధీనంలో ఉన్నాయి.

కామారెడ్డి గంగపుత్ర భవనానికి శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ నవంబర్ 22

కామారెడ్డిలో గంగపుత్ర సంఘం భవనానికి ఈ నెల 14వ తేదీనాడు శ్రీ కుంట నర్సయ్య శంకుస్థాపన చేశారు.

సంఘాధ్యక్షుడు శ్రీ బి. బాలయ్య అధ్యక్షత వహించారు.

శనివారం నవంబరు 27న ఉదయం ఆటతో విడుదల!



ప్రభాత్ హైదరాబాద్ | అలంకార్ సికింద్రాబాద్ | లక్ష్మీ వరంగల్

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietor of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher K. R. Nanda gopal, L.M.E.E., Editor: Gora Sastry